Reg No. 1118. విడిపత్రిక అణ్ణన్నర.

ఆంధ్రపత్రిక

315955

Founder : K. NAGESWARA RAO

Vol. 30. ANDHRA PATRIKA, MADRAS. MONDAY, 28-2-1944 No 276

అసెంబ్లీలో ప్రభుత్వపక్షానికి మరి రెండు పరాజయములు

రైల్వే బడ్జెట్టుపై సభ్యుల తీవ్ర విమర్శ

రైళ్లను నిలుపుదల చేయుటకు అసమ్మతి

(స్వకీయవిలేఖరి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:—

నేడు, రైల్వేబడ్జెటు చర్చ పరిషదీయ మరి ఉదయాలో ప్రతిపక్షవర్గబలము శిథిలమగుటచే రెండవతీటలపుగా 11 రైల్వేగ్రాంటు వోటు లేకుండా ఆమోదింపబడెను. వయసు మీరిన ఉద్యోగులకు కాలపరిమితి హెచ్చించినందుకు ప్రభుత్వమువారి నిరసనసిం చుచూ ముస్లిం సభ్యులు ప్రతిపాదించిన కోత తీర్మానము వెగ్గిన తరువాత, విజయోత్సాహ భరితులగు కాంగ్రెసు పార్టి డిప్యుటీ నాయకుడు అబ్దుల్ కయూమ్ గారు ప్రభుత్వమువారు సభ్యుల నిరసనను నంగీకరించి రైల్వేఉద్యోగులను మెచ్చుకొని ప్రకటన చేసినదా? అని యడిగెను. ఇట్టి ప్రకటన ప్రభుత్వపక్షమున దెల్పాలుగారు చేయవలసిపోయిని అందుకై తగినరీతిగా మీకు ప్రత్యుత్తరమొసంగెదము అని కయూముగారు చెప్పిరి. రైల్వేబోర్డు గ్రాంటును వోటుకు పెట్టవలెనని ప్రతిపక్షవర్గమువారు కోరగా వోట్లు నైకొనబడెను. ప్రభుత్వమువారికి 43 వోట్లు, ప్రతిపక్షవర్గమునకు 40 వోటు వచ్చెను. జమ్నాదాసు మెహతా, జోషీ, భాయిపరమానంద్ గారలు తటస్థముగానుండిరి. అయ్యవుడు తనవోటును ప్రభుత్వమువారి కిచ్చుటచే గ్రాంటు ఆమోదింపబడెను. ఈఘటనవల్ల ప్రతిపక్షవర్గబలము శిథిలమయ్యెను ఇతర గ్రాంట్లను వోటుకు పెట్టవలెనని వారు కోరలేదు. అన్నియు వోటు లేకుండ ఆమోదింపబడెను. ప్రభుత్వ సభ్యులతో గుట్టాడుకొని వారి వోట్లుపడకుండు ప్రయత్నమేమియు చేయకపోవడమే నేమనలిస్టువర్గీయ సభ్యులు ముగ్గురు నేడు ఢిల్లీ నుండి వెళ్లిపోవుటగి మనిపడగినవిషయము. నేడు జరిగిన వోటింగులో పాల్గొనుటకు యిద్దరు ముస్లిమ్‌లీగ్ పార్టీ సభ్యులు గైర్హాజరులో లేకపోయిరి. శ్రీమతి రేణుకారేకన్యయు, ప్రభుత్వపక్ష సభ్యుడును ఆంగ్లో ఇండియనపక్షనాయకుడును అగు ఆంథనీగారు వోటింగులో పాల్గొనలేదు. రేణుకారేకన్య కొన్నాళ్ల నుండి ఢిల్లీలో లేకుండెను. సభలో పాల్గొనుచున్న 14 మంది కాంగ్రెసు సభ్యులు నేడు సభలో నుండిరి. ప్రభుత్వపక్షమున ప్రాంతవాగారివోటు పక్షముండి మాచుకొని రెయిజాడ హన్సరాజ్ గారు ఢిల్లీ నుండి పయనమైపోయిరి. రైల్వేబడ్జెట్టు నంతటిని నిరాకరించుటకు ప్రతిపక్షవర్గమువారుసంకల్పించియుండిరి. జమ్నాదాసు మెహతా, జోషీ, భాయిపరమానంద్ గారలిట్టి వైఖరి నవలంబింపనిచో తమ పక్షమున అబ్దుల్ కయూముగారు గావించిన దెదిరింపును ప్రతిపక్షవర్గమువారు నెగ్గించుకొనియుండెడివారు.

చర్చ వివరాలు

నేడు అసెంబ్లీలో రైల్వే కార్మికులకు హెచ్చుగరల ధర్మములు (డియర్‌నెస్ అలవెన్స్) ఇవ్వవలెనని జమ్నాదాస్ మెహతాగారి నిర్మాణంపై వోటింగులో ప్రభుత్వానికి మరొక వోటమి కొంచెంలో తప్పింది ప్రెసిడెంట్ తన కాస్టింగ్ వోటును ప్రభుత్వపక్షానికి వేసెను ఉభయపక్షములకు 42 వోట్లు సరిసమానంగా పడినవి

రైల్వే అధికారులు పెలకొల్పిన ఆహారధాన్యాల దుకాణాలలో అమ్మే సరుకులను కొన్ని సాంపుల్‌గా తీసి లాల్‌చంద్ నవల్రాయ్‌గారు సభ్యులకు చూపి, ఎంత రద్దరకం ధాన్యం సప్లయి అవుతున్నదో గమనించమని సభ్యులను హెచ్చరించిరి. రైల్వేకార్మికులకు హెచ్చుగరల భత్యముల విషయమై మెహతాగారు తెచ్చిన కోత తీర్మానమును నవల్రాయ్‌గారు బలపరచిరి.

సర్ అబ్దుల్ హాలీ (వ్యాపారశాఖా సభ్యుడు) "సోనులు సప్లయి చేసిన దెవరు?"

నవల్రాయ్ "కరాచీ సప్లయి చేసింది. కాని దీనిలో అందులో పేలే రకాలు కలిపినారు (నవ్వు).

రైల్వేకార్మికుల స్థితిగతులను జమ్నాదాస్ మెహతాగారిట్లు వివరించిరి "యుద్ధానికి పూర్వం కంటె నేడు జీవన వ్యయం ఇబ్బడికంటె హెచ్చుగా పెరిగింది. కార్మికులసేవను ఉద్దేశించి వంతమాత్రాన లాభంలేదు. 7 లక్షల మంది రైల్వే కార్మికులకు, వారి భార్యాబిడ్డలు మరొక 21 లక్షల మందికి న్యాయం జరిగవలెను.

ప్రస్తుతం రైల్వేకార్మికునికి ఇచ్చే అలవెన్సు నరల పెరుగుదలలో 16 వ వంతుకు కొంచెం హెచ్చుగా సరిపోతుంది. 50 రూపాయలజీతానికి 8 రూపాయల అలవెన్సు, 8½ రూపాయలకు కొంచెం పైగా ఆహారధాన్యం సప్లయిరూపేణా ఇస్తున్నారు

ఇందువల్ల రైల్వేకార్మికులు చాలాత్యాగం చేయవలసి వస్తున్నది. ఆ విధంగా వారు చేయవలసిన అగత్యంలేదు. గ్రిగారీ కమిటీవారు జీతాన్ని ఇబ్బడి చేయవలసిందని శిఫారసుచేసిరి. కమిటీలో ఒక్కరు మాత్రమే జీతం ముప్పావుభాగం ఎక్కువ కావలెనని సూచించిరి."

యుద్ధరవాణా సభ్యుడు "గ్రిగారీకమిటి నివేదిక రహస్యపుపత్రం.'

మెహతా. "నేనేమైనా రహస్యములు వెల్లడిచేసివుంటే, అందుకు నేను చింతిస్తున్నాను"

రైల్వేకార్మికుల స్థితి బాగుపడవలెననీ, యుద్ధరకంగా జీతాలుతీస్తుండే కార్మికవిషయమైకూడా ప్రభుత్వం కొంత శ్రద్ధవహించవలెనని నవల్రాయ్‌గారు తెలియజేసిరి.

నెలకు 25 రూపాయల జీతం తీసే కార్మికునిస్థితి మెహతాగారు ప్రస్తావించిన వారి స్థితికంటే అధ్వాన్నంగా వున్నదనీ, విలక్షణంగా లాభాలు వస్తున్నప్పుడు రైల్వే అధికారులు డబ్బులేదని పాట పెప్పరాదనీ యన్. యమ్. జోషీ గారు హెచ్చరించిరి. ఇంగ్లండు, అమెరికాలలో యుద్ధసమయంలో అదనంగా జీతంతీయడమే కాక ధరల పెరుగుదలకు సరిసమానంగా అన్నివిధములైన అలవెన్సులను కార్మికులు సంపూర్ణంగా పొందుతున్నారని చెప్పి జోషీ గారు బొంబాయిలోని రైల్వేకార్మికుని పరిస్థితిని ఈ విధంగా వర్ణించిరి "నెలకు కనీసం కార్మికునికి జీవనవ్యయం 50 రూపాయలవుంటందని ప్రభుత్వమువారు బహుటి తీర్మానించింది. ప్రస్తుతం రైల్వేకార్మికుడు పొందే అలవెన్సు వేతనం అన్నీకలిపి 37-8-0 అప్పటికీ కమిటీనిర్ణయించిన మొత్తానికి 13 రూపాయలు తక్కువే. ఈలోటుకూడా పూర్తిగా భర్తీచేయవలెను "

సర్ జయుద్దీన్ అహ్మద్ "మీపాయకొనుగోలు శక్తి ప్రస్తుతం నాల్గోవంతుకు తగ్గింది అందుచేత గవర్నమెంటు నౌకర్లకందరికీ-అర్ధికసభ్యునికి సైతం-జీతాలు రెండింతలు చేయవలెను' (నవ్వు)

ఒకరు "నాల్గింతలు కొనక్కరలేదా?

సర్ జయుద్దీన్ "అన్ని కరెన్సీనోట్లు అచ్చువేయించుటం కష్టంగదా.'

ప్రభుత్వ సభ్యుని జవాబు

రైల్వేకార్మికుల అలవెన్సుకు 7 కోట్ల రూపాయలు ధాన్యం సప్లయిలెక్కలో 10 కోట్ల రూపాయలు ఖర్చవుతున్నదనీ, మొత్తం కార్మికుల జీతంలో నూటికి 50,60 వంతుల వరకు కార్మికులకు హెచ్చుగా లభ్యమవుతున్నదనీ, అఖిలభారతసమస్యయగు ఈ అలవెన్సువిధానాన్ని నిరతరం ప్రభుత్వం కనిపెట్టి పరిశీలిస్తున్నదనీ ప్రభుత్వ(రవాణా శాఖా) సభ్యుడు సర్ ఎడ్వర్డు బెంథాల్ సమాధాన మిచ్చెను.

మొత్తానికి ప్రస్తుతం రైల్వే కార్మికుల అలవెన్సు పెంపుచేయవలసిన అవసరంలేదని ప్రభుత్వసభ్యుడు వాదించెను."ధరలు ఎక్కువగా పెరిగినకొద్దీ 1942 ఆగస్టులో వుండిన ధరలప్రకారం కార్మికులకు నాలుగు వస్తువులు అత్యావశ్యకమయ్యే విధాన ఆహారధాన్యాల పాపులను ప్రభుత్వం ఏర్పరచింది అనలఖరలకు భోజనం లభ్యమయ్యే రీతిని, మధ్యతరగతి రైల్వే కార్మికులకు (ఆంథనీ నూచించినవారికి) ఏర్పాట్లు చేయబడుతున్నవి. జీవనవ్యయప్రమాణం ప్రస్తుతం నిలకడగా వుండే స్థితిలోకి వచ్చిందని జమ్నాదాస్ మెహతాగారు సైతం అంగీకరించిరి.

2 వ పేజీ చూడుడు



కంట్రాక్టు నాటకముల అత్యాచారం అంతరించాలి

కళాపరిషత్తు అధికారసంస్థగా ఏర్పడాలి

12 వ నాటకకళాపరిషత్సభలో శ్రీ చల్లపల్లి ప్రారంభోపన్యాసం

ప్రముఖుల సందేశాలు

బందరు, ఫిబ్రవరి 26:—

నేటికిరెండవ ఆంధ్రనాటకకళాపరిషత్తు ద్వాదశసమావేశము మినర్వాటాకీహాలునందు అతివైభవముతో ప్రారంభమయ్యెను. టాకీహాలు, సభ్యులతోను, ప్రేక్షకులతోను క్రిక్కిరిసి యుండి మహాసభ ఉపన్యాసములు ప్రతివారికి వినుపడునటులు నిశ్శబ్దముగా నుండెను. అధ్యక్షుడోపన్యాసానంతరము శ్రీ రాళ్లభండి వెంకటసీతారామశాస్త్రి, ఆంధ్ర నాటక సంఘ కార్యదర్శిగారు మహాసభ, పరిషత్తు జయప్రదముగా జరుగవలెనని ఆశీర్వదించుచూ, ఈదినమువారు పంపినలేఖలను చదివిరి. డాక్టరు కలిన్స, శ్రీ వెజవాడ రామచంద్రారెడ్డిగారు, శ్రీ కపిలకొపతిగారు (ఆల్ ఇండియా రేడియో, ఢిల్లీ), ఆంధ్రప్రభ సంపాదకులు, తిరువనంతపురములోని కథాకళి ప్రఖ్యాతులు శ్రీ గోపినాథ్‌గారు, శ్రీయుత శొంఠి వెంకటరామమూర్తిగారు (అడ్వొకేటు), శ్రీమతి రుక్మిణీ అరండేల్; శ్రీ బల్లాటి టి. రాఘవాచార్యులుగారు, అవధాన శిరోమణి పండిత వాళ్లపల్లి వెంకటశాస్త్రిగారు, శ్రీ భమిడిపాటి కామేశ్వరరావుగారు, డాక్టరు. డి రామకృష్ణారావుగారు ఆంధ్రవిశ్వవిద్యాలయ, శ్రీ యస్ యన్. మూర్తి (మద్రాసు లేడియా) మొదలగువారు ఆశీర్వచనములూ లేఖల బంపిరి.

చల్లపల్లి రాజావారి ప్రారంభోపన్యాసము

శ్రీ చల్లపల్లి రాజా శ్రీమంతు యార్లగడ్డ శివరామప్రసాద్ బహద్దరుగారు తమ ప్రారంభోపన్యాసంలో ఈ క్రిందివిధంగా నేటి నాటకరంగస్థితినీ, సంస్కరణావశ్యకతనూ వివరించిరి

గత 20,30 సంవత్సరములలో మన నాటకములయందు విశేషమయిన మార్పు కనబడును. వేసిన నాటకములనే వేయుట, ఆడినపద్ధతినే ఆడుట మన వారికి సరిపాటి అయిపోయినది. ఇదియే ఉచితమని భావింతురో లేక క్షణక్షణమునకు మార్పునొందుచు అనేక నూతన సమస్యలతో నిండియున్న ప్రస్తుత పరిస్థితులకు ఈ ప్రాతినాటకములు పనిరావని ఆలోచింతురో, ఈపరిషత్తు నిర్ణయించు శ్రేయస్కరము మార్పే అవసరమని తోచినయెడల, అది ఎట్టిదిగా నుండవలెనో సూచించుటయు మంచిది.

కవు లెట్టిదృష్టిని రచించవలెను? ప్రదర్శకులెట్టి శ్రద్ధ తీసుకొనవలెను? రంగస్థలనిర్మాణములో ఎట్టి క్రొత్తపోకడలు చేరవలెను? నాటకముల మంచిచెడ్డ లేపద్ధతులను విమర్శించవలెను? ఇట్టి ప్రశ్నలకెన్నిటికో ఈసమావేశము తగిన సూచనలను చేయవలసి యుండును. అట్లు సూచించి ఆంధ్రనాటకకళకు వికాసమార్గమును చూపి, మరొన్నతపదవి నందునట్లు చేయుటకు మీ కన్నన సమర్థులుంటారు; ఇంతకన్నను తొలి తరుణముండదు.

ఇట్లనుటకు కారణమున్నది నినీమాలన నాటకకళకు అవాంతరము కలుగనేమో అను భయము అంతరించియున్నది ఎన్ని నినీమాలు అడ్డుతగిలినను, నాటకకళకు విచ్ఛిత్తి లేదను మాట స్థిరపడినది. ఈ కళ జీవనదివలె కూలంకషముగ ప్రవహించుచుండునని తేలియయినది. లక్ష నినీమాలను చూచినను, నాటకములయందు వెగటుపుట్టదు. ఫొటోగ్రఫీ ఎంత వ్యాప్తిగాంచినను చిత్రలేఖనమునకు విలువ స్థిరము. ఆ రుచి వేరు, ఈ రుచి వేరు, దాని విధానమొకటి, దీనివిధాన మింకొకటి. ఈసత్య మిప్పుడు బాగుగా బోధపడినది. నాటకావేశము మరలనొక్కసారి చేశమున వెల్లివిరిసినది. పురాతనులు నూతనులును ఒక్కరీతిని రంగస్థలమున కెగబడుచున్నారు. ప్రయత్నము సర్వతోముఖముగ సాగుచున్నది. కాబట్టి యిదియే మంచి తరుణమని మనవిచేసితిని.

నూతనోత్సాహము వెర్రితలలు వేయరాదు

ఈ నూతనోత్సాహము వెర్రితలలు వేయకుండ చూచుభారము యీ పరిషత్తుమీద నున్నది. ఈ ఉత్సాహమును సక్రమమైన పద్ధతిని ప్రసరించునట్లు చేయుట కళకును, దేశమునకును శ్రేయస్కరము. కళయందలి కృషి అనేక ముఖములుగా నున్నది రచన సాధన సామగ్రి నిర్వహణము మొదలగు శాఖలెన్నో కలవు ఒక్కొక్క శాఖయందును ఎందరెందరో పాటుపడుచున్నారు. సగటున చూచినయెడల కొన్ని వేల మందికిని కొన్ని లక్షల ధనమునకును సంబంధించిన కళయని తేటపడును. దీనిని ఒకకళావృత్తిగా భావించుట తప్పుకాదు కళావృత్తియొక్క మంచి చెడ్డలనిబట్టనే, ప్రజల బాగోగులు కొంతవరకు ఆధారపడియుండును. ఈకళావృత్తి యందలి గుణాగుణములు బట్టయే, ఆంధ్రజాతి విజ్ఞానవికాసములు నిర్ధారితములగును. కాబట్టి ఎవరు ఇష్టమువచ్చినట్లు వారు ప్రవర్తించుట కళకాశము లేదు.

వ్యక్తిస్వాతంత్ర్యి మెంతవరకు

మని 'వ్యక్తిస్వాతంత్ర్యమో' అని అందురేమో! నిజమే! మన కవులకు, నటులకు, అందరికిని, వ్యక్తిస్వేచ్ఛ ఉండవలసినదే కాని, దేనికయినను ఒక పరిమితి. ఒక నియమము ఉండవలయును జడాలు వ్యక్తిస్వాతంత్ర్యమను పేర బరుసచున్న కంట్రాక్టు నాటకములను చూచుచున్నాము. వాని లో గనబడుచున్న దురాచారములు మన కందరకును తెలిసినవే. ఆ కంట్రాక్టు నాటకములలో కొందరు నటకులు - పాత్రధారణమే వృత్తిగా జీవించుచుండు నటకులుగూడ - ప్రస్తావించు విధానము ఎట్టివారి కయినను అసహ్యమును కలిగించక మానదు. లోపపూరితములయిన ఆ నాటకములను చూచి నప్పుడు మహాయాతన నవభవించని నాటకాభిమాని ఒక్కడయిన నుండడు. సకాలమునకు రారు, వచ్చినను సవ్యముగనుండరు: ఉన్నను ఎరికివారే, ఒకరితో నొకరికి పొసగదు. అసంపూర్ణ రామాయణమునందు కవి మూడవ లోపములన్నియు సత్యములని మన మనుచరుడు నెరుగుదుము. నాటకమంతయు పట్టి బూటకముగా నోతెబుట్టించును. ఇదియే వ్యక్తిస్వాతంత్ర్యమైన యెడల ఆ స్వాతంత్ర్యమెంత శీఘ్రముగ నశించినవంతే మేలు. వ్యక్తిస్వాతంత్ర్య మనుపేరున యిప్పుడు నడబడుచున్నది కేవలము కరాళోహము మోదము ఫలలోభమునే గాని కళాభిమానము వృత్తిగౌరవము కల్గినవైన కొనరారు.

ఇది వ్యక్తిస్వాతంత్ర్య మని పింగిచు కొనుదవ్వలెంత్ర్యి దుర్వినియోగము. ఈ దురుపయోగము వలన కళ నశించును. ఆంధ్రజాతి గౌరవము సన్నగిల్లును.

కవినిగాని నటనునిగాని వ్యవస్థాపకునిగాని యిన్నుసంగ కెలలతో కట్టి నిరోధించవలెనని యెవ్వరును అనరు వారి స్వేచ్ఛ వంటి ని అరికట్టవలెనని ఎవ్వరును చెప్పరు. కాని, ఆ స్వేచ్ఛ అనునది కళ కంతటికిని చేరుపురుగుగా పరిణమించునప్పుడు దానిని నిరోధించకతప్పదు. ఆపేరున నాటకరంగ సర్వస్వమునకు అపఖ్యాతి కలుగనున్నప్పుడు, దానిని అరికట్టకతీరదు. దీనిలో దాక్షిణ్యమునకు అవకాశములేదు. వ్యక్తిస్వాతంత్ర్యము సంస్థయొక్క వినాశమునకు దారితీయరాదని తీత్వవేత్త లంగీకరించిన విషయము.

అట్టి సంస్కరణ మన ఆంధ్రనాటకరంగమునకు చాల అవసరముగ కనబడుచున్నది నాటకాభిమానులందరును, ముఖ్యముగ యీ పరిషత్తు - ఏకగ్రీవముగ ప్రయత్నము చేయవలసిన ఆవశ్యకత కలదు మన కవులకును, నటులకును చక్కని సంప్రదాయ మర్యాదను నిర్మించవలసిన అగత్యమున్నది. ఆ మర్యాద నాటకకళ యందలి విభాగంగల స్వేచ్ఛను కాపాడుచునే, కళావికాసమునకు తోడ్పడుటకు చాలి యుండవలయును దేశమునకును, కాలమునకును తగిన రీతిని ఉపకరించవలెను. లేనియెడల యీ కళ యంతయు హాస్యాస్పదమే అగును. అట్టి దురవస్థ పగవారికయినను వలదు.

అధికారసంస్థ అవసరము

తక్కిన కళలతోపాటు, మన నాటకకళయు కొంత నియమబద్ధముగ నిలయుండరాదు' తక్కిన వారివలెనే మన వారును ఒక కేంద్రసంస్థాధికారమున నొకరికు నొకరాదు? భక్తిశ్రద్ధావేశములను కలిగించుటకును, దురాచారములను తొలగించుటకును, అట్టి సంస్థ మన కళకు చాల అవసరమని నాకుతోచుచున్నది. అట్టి దేదో ఒకసంస్థ పర్యవేక్షణ చేయకుండిన యెడల, మన కళకు పురోభివృద్ధి సత్వరము కలుగదేమో యని నా సందేహము. కళయందు భక్తియు, ప్రజాక్షేమాయుమనెడి ధ్యేయమును మన నటకులకును, వ్యవస్థాపకులకును కలుగవలెననిన, అట్టిదేదో ఒక అధికార సంస్థ అవశ్యకమని నాతలంపు. ఈ విషయమున మీరు నాతో నేకీభవించలేని, అట్టి సంస్థకొరకు ఎక్కువ శ్రమపడ నక్కర లేదు. 12 సంవత్సరములనుండి నాటక కళా వికాసము కొరకు-పీఠికైనంత వరకు - ప్రయత్నము చేయుచుండిన ఈ పరిషత్తే అన్ని విధముల నా అధికారమునకు తగియుండును కనుక నాధికారులుగా చేర్చుకొని, యీ పరిషత్తే ఆ అధికారము నందవచ్చును. ఉచితమైన సూచనలు చేసి, ఈ పరిషత్తే ఆంధ్రనాటకములకు తగిన నాయకత్వము వహించవచ్చును. దీనివలనందరి నాటకకళోత్సాహము నంతటిని ప్రయోజనకరమైన పద్ధతులలో నడిపించి, ఈపరిషత్తే కళకును, ప్రజలకును ఎంతయో ఉపకరించవచ్చును. అట్టిగూడమాన్యమును ఆంధ్రనాటకరంగము తోడరపిరివేయుగ ప్రకాశించును. ప్రజాప్రయోగమునకు నాటకరంగము ఇది వ్యక్తి స్వాతంత్ర్య మని పింగిచు కొనుదవ్వలెంత్ర్యి దుర్వినియోగము. ఈ దురుపయోగము వలన కళ నశించును. ఆంధ్రజాతి గౌరవము సన్నగిల్లును.

కవినిగాని నటనునిగాని వ్యవస్థాపకునిగాని యిన్నుసంగ కెలలతో కట్టి నిరోధించవలెనని యెవ్వరును అనరు వారి స్వేచ్ఛ వంటి ని అరికట్టవలెనని ఎవ్వరును చెప్పరు. కాని, ఆ స్వేచ్ఛ అనునది కళ కంతటికిని చేరుపురుగుగా పరిణమించునప్పుడు దానిని నిరోధించకతప్పదు. ఆపేరున నాటకరంగ సర్వస్వమునకు అపఖ్యాతి కలుగనున్నప్పుడు, దానిని అరికట్టకతీరదు. దీనిలో దాక్షిణ్యమునకు అవకాశములేదు. వ్యక్తిస్వాతంత్ర్యము సంస్థయొక్క వినాశమునకు దారితీయరాదని తీత్వవేత్త లంగీకరించిన విషయము.

అట్టి సంస్కరణ మన ఆంధ్రనాటకరంగమునకు చాల అవసరముగ కనబడుచున్నది నాటకాభిమానులందరును, ముఖ్యముగ యీ పరిషత్తు - ఏకగ్రీవముగ ప్రయత్నము చేయవలసిన ఆవశ్యకత కలదు మన కవులకును, నటులకును చక్కని సంప్రదాయ మర్యాదను నిర్మించవలసిన అగత్యమున్నది. ఆ మర్యాద నాటకకళ యందలి విభాగంగల స్వేచ్ఛను కాపాడుచునే, కళావికాసమునకు తోడ్పడుటకు చాలి యుండవలయును దేశమునకును, కాలమునకును తగిన రీతిని ఉపకరించవలెను. లేనియెడల యీ కళ యంతయు హాస్యాస్పదమే అగును. అట్టి దురవస్థ పగవారికయినను వలదు.

అధికారసంస్థ అవసరము

తక్కిన కళలతోపాటు, మన నాటకకళయు కొంత నియమబద్ధముగ నిలయుండరాదు' తక్కిన వారివలెనే మన వారును ఒక కేంద్రసంస్థాధికారమున నొకరికు నొకరాదు? భక్తిశ్రద్ధావేశములను కలిగించుటకును, దురాచారములను తొలగించుటకును, అట్టి సంస్థ మన కళకు చాల అవసరమని నాకుతోచుచున్నది. అట్టి దేదో ఒకసంస్థ పర్యవేక్షణ చేయకుండిన యెడల, మన కళకు పురోభివృద్ధి సత్వరము కలుగదేమో యని నా సందేహము. కళయందు భక్తియు, ప్రజాక్షేమాయుమనెడి ధ్యేయమును మన నటకులకును, వ్యవస్థాపకులకును కలుగవలెననిన, అట్టిదేదో ఒక అధికార సంస్థ అవశ్యకమని నాతలంపు. ఈ విషయమున మీరు నాతో నేకీభవించలేని, అట్టి సంస్థకొరకు ఎక్కువ శ్రమపడ నక్కర లేదు. 12 సంవత్సరములనుండి నాటక కళా వికాసము కొరకు-పీఠికైనంత వరకు - ప్రయత్నము చేయుచుండిన ఈ పరిషత్తే అన్ని విధముల నా అధికారమునకు తగియుండును కనుక నాధికారులుగా చేర్చుకొని, యీ పరిషత్తే ఆ అధికారము నందవచ్చును. ఉచితమైన సూచనలు చేసి, ఈ పరిషత్తే ఆంధ్రనాటకములకు తగిన నాయకత్వము వహించవచ్చును. దీనివలనందరి నాటకకళోత్సాహము నంతటిని ప్రయోజనకరమైన పద్ధతులలో నడిపించి, ఈపరిషత్తే కళకును, ప్రజలకును ఎంతయో ఉపకరించవచ్చును. అట్టిగూడమాన్యమును ఆంధ్రనాటకరంగము తోడరపిరివేయుగ ప్రకాశించును. ప్రజాప్రయోగమునకు నాటకరంగము సుహృత్తరమైన సాధనమును మాటమాత్ర సార్థకముచేయును. తగిన ప్రయత్నముచేసి క్రమక్రమముగ మన పరిషత్తు ప్రభుత్వమువారి ఆమోదమును, అధికారమునుగూడ పొందవచ్చును. తరువాత నాటకప్రదర్శనములకు అనుమతి నిచ్చునప్పుడు ప్రభుత్వాధికారులు ఈ పరిషత్తు సలహానడపించక తీరదు. అక్రమ ప్రవర్తకులయిన నటకులపై ఆంధ్రవిధించుటకుకూడ ఈ పరిషత్తు అధికారము నందవలెను. దానివలన, అక్రమ ప్రవర్తనకు బలమైన నిరోధములు, ఉచిత వికాసమునకు జీవమైన ప్రోత్సాహమును కలుగక తప్పవు. మన కవుల నెరుగుట ఏర్పడి, ఉన్నతస్థితికి వచ్చుచున్న పిల్లవేంబటీనికి దృష్టాంతము కాగలదు.

ఇంతకన్న కాదు; ఇందరు ప్రముఖులు పొగ్డాడుచున్న ఈ పరిషత్తు అట్లు చేయ నిశ్చయిస్తుడే కృతార్థతను పొందగలదు. అప్పుడే ఈ పరిషత్తు చేసినపేరు సార్థకమై ప్రజల కృతజ్ఞతకు పాత్రము కాగలదు.

పిన్లాండుకు రష్యన్ యుద్ధవిరామషరతులు

1940 సం॥ సరిహద్దు పునరుద్ధరణ

జర్మను సేనల నిర్బంధము

లండన్, ఫిబ్రవరి 26.—

రష్యనులు ఊహించిన యుద్ధ విరామ షరతులను ఫిన్లాండు చెరిపినట్లు తెలుస్తున్నది (1) 1940, మార్చి 12 వ తేదీన ఒప్పుకున్న సరిహద్దు గీతను రష్యా ఒప్పుకోగలదు (2) ఫిన్లాండు ప్రభుత్వ నిర్మాణ విషయంతో సోవియట్టుకు అక్కరలేదు (3) ఫిన్నులు, రోవానేమీ అనే స్థలం నుండి మూర్మన్‌కు నేరుగా తమ సేనలను జతపరచి యిపుడు నార్వేయందున్న జర్మను సేనల కదల పీలులేక బంధించవలెను ఈ షరతులు ఆధారముగా చేసుకొని తదితర వివరములన్నీ ఫిన్లాండు రాయబారం మాస్కోలో ఎర్పాటు చేయవచ్చును.

ఫిన్లండు రాయబారానికి ఆహ్వానం

స్టాకహోమ్, ఫిబ్రవరి 26 —

ఫిన్లాండుయొక్క రాజకీయ సైనికరాయబారమును సాధ్యమైనంతత్వరలో మాస్కోకు రమ్మని రష్యనులు ఆహ్వానించియున్నట్లు యిక్కడ వార్తలు తెలిసినది. యుద్ధవిరామ షరతులు శాంతిమరగులు ఆరాయబారవర్గమునకు రష్యన్లు ఎపుడు తెలుపుతారని తెలుస్తున్నది. ఈఆహ్వానం రా॥ జుహో పాసికివిగారికి రష్యన్లు దెలిపారని నమ్మబడుచున్నది.

ఫిన్లాండు అధికారుల సందిగ్ధత

మాస్కోకు ఫిన్లాండు శాంతి రాయబారం పంపవలెనా లేదా అనే విషయమై గెలోనే నిర్ణయంనిగాద ఫిన్లాండు భవిష్యత్తు ఆధారపడగలదని ఎంచబడుచున్నది. ఉభయదేశాలమధ్య సమాధానం కుదురునని విషయజ్ఞులు అనుకొంటున్నారు. ఫిన్లాండు రాయబారము మాస్కోకు పంపేందుకు నిశ్చయిస్తే, సంధిమరగులన కూడా ఆరాయబారం విధిగా అంగీకరింపవలసియుండుననే విషయమును ఆలోచించియే సంధికి విముఖులుగా నుండే కొందరు ఫిన్నులు మాస్కోకు రాయబారం పంపే ప్రయత్నమునకు ప్రతికూలముగా యత్నిస్తున్నారు.

అమెరికాలోని పోలిష్ రాయబారికి పిలుపు

వాషింగ్టన్, ఫిబ్రవరి 26:—

పోలియటు పోలిష్ తగాదా విషయమై ఆలోచించుటకై వాషింగ్టనునందలి పోలిష్ రాయబారి జాకసీకానస్కీగారు లండనుకు ఆహ్వానింపబడిరి.

కాం॥ స్వాతంత్ర్య ప్రమాణం

ప్రభుత్వం నిషేధించుటగూర్చి ప్రశ్నలు

అసెంబ్లీలో హోమ్ మెంబరుగారి సమర్థనము

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26 —

స్వాతంత్ర్య ప్రమాణము నిషేధ విషయమై ఆంధ్రదేశస్థుడగు ప్రశ్నలకు హోం మెంబర్ ఈ విధంగా సమాధానమిచ్చెను —"1930 సంవత్సరములో మొదట ఈ ప్రమాణం కాంగ్రెస్‌వారి నోటనుకు వచ్చింది ఆతర్వాత ప్రమాణం కొన్ని మార్పులతో దేశములో వివిధ ప్రాంతాలలో ప్రచారంలో వుంటూవచ్చింది అప్పుడు దానిని ప్రభుత్వం నిషేధించలేదు. అట్లని ప్రమాణం క్రమబద్ధమని ప్రభుత్వం గుర్తించినట్లు ఎంచుకోరాదు."

ప్రశ్న "ఆప్రమాణపత్రం రాజద్రోహకరమని ప్రభుత్వం ఎప్పుడు తెలుసుకున్నది?"

జవాబు "1934 లో, ఆతర్వాత 1937 లో"

ప్రశ్న "ప్రమాణం విషయమై న్యాయవాద సలహాను ప్రభుత్వంకోరడం ఎందుకు తటస్థించింది?"

జవాబు "ప్రమాణాన్ని మార్పులు లేకుండా మొదటిపద్ధతిలోనే ప్రచారం చేయవలెనని సంకల్పం కలిగినట్లు ప్రభుత్వానికి 1937 లో తెలియవచ్చింది. ప్రమాణంలో రాజద్రోహమును పురికొల్పు భావ వున్నది- చట్టవిరుద్ధమైన సంఘముల కార్యక్రమాన్ని స్వాతంత్ర్య దినోత్సవములు ప్రోత్సహించగలవు అందుచేత వాటిని నిషేధించడమైనది"

మైత్రా "ప్రమాణపత్రం కాంగ్రెసు నుంచే ప్రభుత్వం స్వకరించిందా? ఏవిధంగా వారి కాపత్రం లభ్యమైనది?."

"ప్రభుత్వం పత్రాలు సంపాదించేమార్గాలు అనేకాలు" అని హోంమెంబర్ బదులు చెప్పెను. (నవ్వు)

ఇది వ్యక్తి స్వాతంత్ర్య మని పింగిచు కొనుదవ్వలెంత్ర్యి దుర్వినియోగము. ఈ దురుపయోగము వలన కళ నశించును. ఆంధ్రజాతి గౌరవము సన్నగిల్లును.

కవినిగాని నటనునిగాని వ్యవస్థాపకునిగాని యిన్నుసంగ కెలలతో కట్టి నిరోధించవలెనని యెవ్వరును అనరు వారి స్వేచ్ఛ వంటి ని అరికట్టవలెనని ఎవ్వరును చెప్పరు. కాని, ఆ స్వేచ్ఛ అనునది కళ కంతటికిని చేరుపురుగుగా పరిణమించునప్పుడు దానిని నిరోధించకతప్పదు. ఆపేరున నాటకరంగ సర్వస్వమునకు అపఖ్యాతి కలుగనున్నప్పుడు, దానిని అరికట్టకతీరదు. దీనిలో దాక్షిణ్యమునకు అవకాశములేదు. వ్యక్తిస్వాతంత్ర్యము సంస్థయొక్క వినాశమునకు దారితీయరాదని తీత్వవేత్త లంగీకరించిన విషయము.

అట్టి సంస్కరణ మన ఆంధ్రనాటకరంగమునకు చాల అవసరముగ కనబడుచున్నది నాటకాభిమానులందరును, ముఖ్యముగ యీ పరిషత్తు - ఏకగ్రీవముగ ప్రయత్నము చేయవలసిన ఆవశ్యకత కలదు మన కవులకును, నటులకును చక్కని సంప్రదాయ మర్యాదను నిర్మించవలసిన అగత్యమున్నది. ఆ మర్యాద నాటకకళ యందలి విభాగంగల స్వేచ్ఛను కాపాడుచునే, కళావికాసమునకు తోడ్పడుటకు చాలి యుండవలయును దేశమునకును, కాలమునకును తగిన రీతిని ఉపకరించవలెను. లేనియెడల యీ కళ యంతయు హాస్యాస్పదమే అగును. అట్టి దురవస్థ పగవారికయినను వలదు.

అధికారసంస్థ అవసరము

తక్కిన కళలతోపాటు, మన నాటకకళయు కొంత నియమబద్ధముగ నిలయుండరాదు' తక్కిన వారివలెనే మన వారును ఒక కేంద్రసంస్థాధికారమున నొకరికు నొకరాదు? భక్తిశ్రద్ధావేశములను కలిగించుటకును, దురాచారములను తొలగించుటకును, అట్టి సంస్థ మన కళకు చాల అవసరమని నాకుతోచుచున్నది. అట్టి దేదో ఒకసంస్థ పర్యవేక్షణ చేయ

నోటీసు

మద్రాసు స్మాల్‌కాజ్ కోర్టు

దావా నెం. 85/44.

వాది —ఎస్. సుబ్బయ్యగుప్త,

ప్రతివాది —పి. కృష్ణయప్పమొదలి.

ప్రతివాదులనుండి రూ. 81-0-3

రాబట్టుకొనుటకు తెచ్చిన పై దావా 2-3-44 తేదీకి 3 వ జడ్జిగారి యెదుట విచారణకై వాయిదా వేయబడినదని ప్రతివాదికి యింటిమూలముగా తెలియజేయబడినది

రామానుజం & వెంకటశేషయ్య,

వాదిలేఖపు అడ్వకేట్లు

టెండరు నోటీసు

విశాఖపట్టణం జిల్లాబోర్డు సెంట్రల్

ఆయుర్వేదిక ఫార్మసీకొరకు ముడిపదార్థములు మొదలగునవి 1944-45 వ సంవత్సరమునకు సప్లయిచేయుటకు ది 1-3-1944 తేదీ సాయంకాలము 3 గంటలవరకు సీల్డు టెండరులు తీసుకొనుదురు. టెండరులకు కావలసిన షరతులన్నియు విశాఖపట్నం జిల్లాబోర్డు ప్రెసిడెంటు వారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును.

విశాఖపట్నం } (సం) కె. ఎస్. రాజు,
డి॥ వో॥ ప్రెసిడెంటుపగాను

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

నోటీసు

రైవుడు పనివాళ్ల మైయినుగా

రాయపురంనుండి తిరువళ్లూరుకు నడుచుచున్న నెం 75 రు బండి, 1944 మార్చి 1 వ తేదీనుండి ప్రతి స్టేషనువద్ద ఆగుచు రాయపురంనుండి తిరువళ్లూరుకు పబ్లిక్ లోకల్ ప్యాసెంజరు ట్రెయినుగా నడచును. ఆయా స్టేషనులనుండి దిగుక తెలిపిన టైమింగుల ప్రకారము బయలుదేరును.

బయలుదేరుట		గం.	ని
రాయపురం	.	7	10
వాషర్‌మన్ పేట	,,	7	16
పెరంబూడు	.	7	24
విల్లివాక్కం	,,	7	44
అంబత్తూర్	,,	7	55
ఆవడి	,,	8	2
తిరువళ్లూరు	చేరుట	8	36

ఇతర స్టేషనుల టైమింగులు స్టేషనులలో అడిగి తెలిసికొనవచ్చును.

ఇండియన్ బ్యాంక్,

లిమిటెడ్.

సీజన్ డిపాజిట్లు

రు. 10,000 అంతకు పైబడిన మొత్తములు యిప్పుడు దిగువ తెలిపిన వడ్డీరేటుకు తీసికొనబడును.

3	నెలలకు సంవత్సరానకు	2%
4	,, ,,	2¼%
5 & 6	,, ,,	2½%

అటువంటి డిపాజిట్లు 1944 సెప్టెంబరు 15-వ తేదీ తరువాతనుండి అనుమతింపబడవు.

ఎన్. గోపాలయ్యర్,

కార్యదర్శి.

ముఖ్య గమనింపు

ఆనందసుధ:- దీనహీనతకు, అందమున కలిగిన నష్టస్వాధులకు రు॥ 2/8

సుధాకస్తూరివటి:- అతిదీర్ఘము, జ్వరము మొ॥ వ్యాధులకు 50మా॥ అ. 8

ఆరోగ్యసుధ:- నష్టస్త మేహ వ్యాధులకు 60 మా॥ రు. 4

స్త్రీసుధ:- స్త్రీల నష్టస్వాధులకు 60 మా॥ రు 3

భృంగామలకతైలం:- నష్టస్త శిరోవ్యాధులకు 4 బా॥ రు. 1

మాదీఫలరసాయనం:- నష్టస్త పైత్యవ్యాధులకు 4 బా॥ రు 1

పై మందులు అందరికిని విరివిగా నష్టయిచేయబడును. మా వద్ద యింకను 250 రకముల మందులు కలవు.

డా॥ శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి & సన్సు

రాజమండ్రి (M. S. M. Ry.)

గొప్పరకం గడియారాలు

జాయల్ అండ్ లివర్ ఫిట్టింగు స్విస్ తయారింపు వేళ సరిగా చూపును 3 సంవత్సరాల గ్యారంటీ ప్రతిమంగళకు కుండనిది వేళ సలుగడరము చేతిగడియారము రూ 14-8 మేలురకము రూ 16-8 స్త్రీలపైట రూ 18 రోల్డు గోల్డు రూ 22 జర్మాన్యువల్ రూ 25 మేలురకం రూ 30 రోలుగోలు 10 సం॥ రూ 35 మేలురకం రూ 38 పోస్టేజి అ 10 చేయు. ఎ 2 డజనుగాలు కొనుక్కొనుటకు ఇష్టపడువారు వెంటనే వ్రాసుకుంటుంటిరి

H DAVID & Co

(A. M) Post Box No 11424,

Calcutta.

"లివరైట్స్"

పిల్లల కడుపులో బల్లవ్యాధికి

ఉద్యోగములలో బ్రిటిష్ ప్రవీణుల నియామకము

భారత శాసనసభలో ప్రశ్నోత్తరములు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:—

నేడు భారతశాసనసభలో సర్ జయుద్దీన్ గారి ప్రశ్నకు ప్రత్యుత్తర మొసంగుచు కార్మికశాఖ సభ్యుడగు డా॥ అంబేద్కరు గారి రిట్లు చెప్పిరి

యుద్ధ టెక్నీషియనులను తర్ఫీదు చేయుటకు ప్రత్యేక ప్రావీణ్యము గల నూగ్గురు ఉపాధ్యాయులు రిక్రూటుచేయబడిరి. వీరిలో నిపుడు 87 మంది ఉద్యోగములలో నున్నారు. వారికి నెలకు 620 నుండి 872 రూపాయలవరకు జీతములు లభించుచున్నవి. అద్దెలేకుండ వారికి యిండ్లొసంగబడుచున్నవి. ఇండ్లులేనిచో అలవెన్సు లొసంగబడుచున్నవి. అవసరమగు ప్రాంతములలో వారికి బండిఖర్చునూ నొసంగబడుచున్నది. టెక్నికలు ట్రెయినింగుస్కీము ననుసరించి యిప్పుడు 270 కేంద్రములున్నవి. ఇవిగాక ఇంజనీరింగు కళాశాలలలో 12 కేంద్రములు, రైల్వేకర్మాగారములలో 27 కేంద్రములు కలవు.

ప్రశ్న. చాలమంది భారతీయులిదివరకే శిక్షణబొందియుండుటచేత, ఈ ఉపాధ్యాయులకు యితరత్ర ఉద్యోగములు చూపినచో యెక్కువ ప్రయోజనకరముగా నుండదా?

డా॥ అంబేద్కరు టెక్నీషియనులనుతర్ఫీదు చేయుపనికంటె యితరత్ర వారు యెక్కువ ఉపయోగకరముగా నుండునని ప్రభుత్వమువా రభిప్రాయపడుచున్నారు.

సర్ జయుద్దీన్ తాము పనిచేయుచున్న ఇంజనీరింగు కళాశాలల నియమనిబంధనలు తమకు వర్తింపవని ఈఉపాధ్యాయులు తలచుచున్నమాట వాస్తవమేనా?

డా॥ అంబేద్కరు ఈ విషయము నాకు తెలియదు. అడిగి కనుగొనెదను.

'డెవలప్‌మెంటు' ఆఫీసర్ల నియామకము

యుద్ధానంతర పునర్నిర్మాణ కార్యక్రమము కొనసాగించుటకు 'డెవలప్‌మెంటు ఆఫీసర్లను' నియమింప ప్రభుత్వమువారు సంకల్పించుచుండి రని శ్రీ కృష్ణమాచారి గారి ప్రశ్నకు ప్రత్యుత్తర మొసంగుచు యుద్ధానంతర పునర్నిర్మాణ కమిటీ ఉపాధ్యక్షులు సర్ జె. పి. శ్రీవాస్తవగారు చెప్పిరి. మొదట విద్యుచ్ఛక్తి, పరిశ్రమలు, వ్యవసాయము, రోడ్లు, వ్యవసాయము నభివృద్ధి చేయుటకు అధికారులు నియమింపబడెదరు. తరువాత యితరశాఖలకు అధికారు లియమింపబడెదరు. ఈ ఉద్యోగములలో భారతీయులకు అభిమానము చూపబడును. అని శ్రీవాస్తవగారు చెప్పిరి.

ఎంత సమర్థులైనను సరే, భారతీయులను కష్టపెట్టుచున్న దేశపౌరులను ఈ ఉద్యోగములలో నియమింపరా దని ప్రజలు కోరుచున్నారను విషయము గౌరవనీయ సభ్యులకి తెలియునా యని దేశముఖ్‌గారడగగా ఆ విషయము తనకు తెలియునని శ్రీవాస్తవగారు చెప్పిరి

సింధులో కాంగ్రెసు డిటెన్యూల నిర్బంధం

ప్రధాని సమాధానం

కరాచీ, ఫిబ్రవరి 25 —

సింధులోని కాంగ్రెసు డిటెన్యూలను విడుదల చేయకుండుట గూర్చి యీ దినం సింధు అసెంబ్లీలో ప్రధాని యం. హెచ్. గజ్దార్‌గారు సమాధానం చెలుపుతూ, వారిని విడుదల చేస్తే ప్రస్తుత మంత్రివర్గం ఉద్యోగంలో నుండదనే భయంతో చేసినపని కాదనియు కాంగ్రెసవారు గత ఆగస్టు తీర్మానం ఉపసంహరించుకొనువరకు డిటెన్యూలను విడుదల చేయుటకు ప్రభుత్వం అంగీకరింప జాలదనియు, ఎవరేగాని యుద్ధ యత్నములకు విఘాతక పనికుంటుమని వాగ్దాన మిచ్చేట్టయితే అట్టివారిని విడుదల చేయుటకు అభ్యంతరము ఉండదనియు చెప్పిరి. అ ప్రె

సర్. జగదీశ్ ప్రసాదు జయకరు సంభాషణ

బొంబాయి, ఫిబ్రవరి 25 —

వైస్రాయి కార్యవర్గంలోని మాజీసభ్యులైన సర్. జగదీశ్ ప్రసాదుగారు నేడుదయం బొంబాయినచ్చి రైటుఆనరబిలు జయకరుగారితో మాట్లాడిరి దేశంలోని రాజ్యాంగ ప్రతిష్టంభనను తొలగించుటకు తగిన మార్గం కన్పించేవిధముత్పన్నమై మాట్లాడిరి. సంధియిలోని యితర నాయకులను వి. డి సవార్కరు, సర్ తేజ్‌బహదూర్, సర్ పురుషోత్తందాసు ఠాకురుదాసు, సర్ అర్దేషిర దలాలు, భూలాభాయిదేశాయి, కే. యం. మున్షీగార్లతో కూడా మాట్లాడెదరు. సప్రూగారిని ఢిల్లీలో మళ్ళీ మొదటివారంలో కలిసికొని మాట్లాడెదరు

గాంధీజీకి సానుభూతి సందేశాలు

1 వ పేజీ తరువాయి

జాంజిబారు భారతీయుల సంతాపం

బొంబై, ఫిబ్రవరి 26 —

జాంజిబారులోని భారతీయులు ఇండియన్ నేషనల్ అసోసియేషన్ యాజమాన్యాన సభచేసి శ్రీ కస్తూరిబాయి మృతికి విషాదాన్ని ప్రకటిస్తూ, తమ సానుభూతిని గాంధిమహాత్మునకు అందజేయవలసినదంటూ ఇండియాలో నేటివ్ పిప్పు అసోసియేషన్ వారికి కేబుల్ పంపినారు.

కాశీలో సభ

కాశీ, ఫిబ్రవరి 26 — కాశీ పౌరులు పురమందిరంలో సమావేశమై కస్తూరిబాయి గాంధిగారి మరణమునకు విషాదం ప్రకటించి, గాంధిమహాత్మునకు సానుభూతిని అందజేశారు.

ఇదే సందర్భంలో కాశీలోని మహిళలు కూడా సభజేశారు. విజయనగరం డవజర్ మహారాణి లలితకుమార్ దేవిగారు సభ కధ్యక్షత వహించారు.

సింహళ జాతీయ కాంగ్రెసు సానుభూతి

కొలంబో, ఫిబ్రవరి 26 : సింహళ జాతీయ కాంగ్రెసువారు గాంధిమహాత్మునకు సానుభూతి నందజేయుచు తంతి నంపిరి.

కరాచీ పౌరసభ

కరాచీ, ఫిబ్రవరి 26 కరాచీ మేయరుగారి అధ్యక్షతను జరగినసభలో వివిధసంఘముల ప్రతినిధులున్నూ కస్తూరిబాయిగారి నిర్యాణానికి విషాదాన్ని వెలిబుచ్చి, మహాత్మునకు సానుభూతి నందజేశారు. 'గాంధిమహాత్మునిచే వెలిగించబడిన స్వాతంత్ర్యజ్యోతికి ఆజ్యమే కస్తూరిబాయి' అని సభలో అభినుతించారు

భారతవర్తకసంఘంవారి సానుభూతి

బొంబై ఫిబ్రవరి 26 భారతవర్తకసంఘంవారు కస్తూరిబాయిగారి స్మృతిచిహ్నంగా నేడు తమ సభను వాయిదావేసిరి.

గాంధీజీకి లండనునుండి అనుతాప సందేశం

లండను, ఫిబ్రవరి 24.—

పార్లమెంటులో లేబరుసభ్యులు విలియం డాబి, రెడరెండ్ పి బోరెస్టెన్, ఇండియాలీగు కార్యదర్శి కృష్ణమీనన్ గాంధీకి ఈ విధంగా సంతాపసూచక తంతి వార్తను పంపిరి

"ఇండియాలీగు, మిత్రులు బ్రిటిషువారు, భారతీయులు అందరు ఇందుమూలంగా మీకు కలిగిన దుఃఖంలో సానుభూతిని పంపుచున్నారు. అనేకులు ఇక్కడ మీ పరితాపాన్ని పంచుకుంటున్నారు."

పార్లమెంటు సభ్యుల సానుభూతి

లండన్, ఫిబ్రవరి 24:—

పార్లమెంటులోని కార్మికసభ్యులు విలియం డాబీ, రెనాల్డు సోరెన్సన్, గార్లను, ఇండియా లీగు కార్యదర్శి కృష్ణమీనన్‌గారున్నూ, మహాత్మున కింది సందేశం పంపిరి

"ఇండియా లీగువారున్నూ, మీ బ్రిటిషు, భారతమిత్రులు యావన్మందీ మీకు కలిగిన నష్టానికి గాఢంగా విచారిస్తున్నారు,"

మితవాద సభానాయకుని సంతాపం

బొంబాయి, ఫిబ్రవరి 24.—

మితవాద సభానాయకులైన సర్. మహారాజసింగ్ గారు లిబరల్ ఫెడరేషన్ కార్యాలయొక్క అధ్యక్షులు సభ్యులపక్షాన మహాత్మాగాంధిగారికి, వారిపుత్రులకూ తమ విచారాన్ని సానుభూతిని అందజేశారు.

డా॥ ముఖర్జీగారి సంతాపం

శ్రీ కస్తూరిబాయిగారివల్ల కలిగినట్టి మూవదాభారత దేశమున్నూ పంచుకొంటున్నది అని హిందూ మహాసభా నాయకుడు డా॥ శ్యాంప్రసాద ముఖర్జీగారు మహాత్మునికి తంతిపంపెను.

ఇతర సభలు-హర్తాళములు

సాంగ్లీలో 23 తేదిని పూర్తిహర్తాళం జరిగింది. విల్లింగ్టను కళాశాల సభలోనూ, సాంగ్లీ వాణిజ్యసంఘంవారునూ సానుభూతి తీర్మానాలు చేశారు.

బొంబైలోని భారత ఎగుమతిదారుల సంఘంవారును, కలకత్తాలోని సుజరాతీ కార్మికులును, స్టేటు కాన్సిలులోని ప్రోగ్రెసివ్ పార్టీ సభ్యులునూ, మైసూరుసంస్థాన ప్రతికారచయితలునూ, పాట్నాలో పౌరసభవారునూ, కలకత్తాలో ట్రెబ్యూగారి అధ్యక్షతను మార్వారీ భద్రనివాసంలో జరిగిన సభవారున్నూ సానుభూతి తీర్మానాలు చేశారు.

హైద్రాబాదులో హర్తాళం

బుధవారమునాడు హైదరాబాదు సికందరాబాదులోని దుకాణములు హోటళ్లు కూడ శ్రీమతి కస్తూరిబాయిగాంధి మరణమునకు సానుభూతి తెల్పుటకు మూయబడినవి.

కరాచీ సభపై నిషేధం

కరాచీ, ఫిబ్రవరి 24

కరాచీలో మేయరుగారున్నూ మరియిరవై మంది పురప్రముఖులున్నూ కస్తూరిబాయి నిర్యాణ సందర్భంలో సభ జరపటానికి 24 వ తేది సంకల్పించిరి కాని, కిటికీన్యూలను గురించి ఏ విధమైన ప్రస్తావనగాని వుండరాదని సిల్లా మేజిస్ట్రేటు పరకు పెట్టినందున సభ రద్దుచేయబడెను. అనంతరం మేజిస్ట్రేటుగారు ఉత్తరువును ఉపసంహరించుకొనిరి. సభ 26 వ తేది జరుగును.

తెనాలిలో సంతాపసభ

తెనాలి, ఫిబ్రవరి 25

శ్రీ కస్తూరిబాయి నిర్యాణమునకు సంతాప సూచకంగా తెనాలిలో నల్ల జెండాలతో వూరేగింపు జరిగింది. శ్రీ నన్నపనేని వెంకట్రావుగారి అధ్యక్షతను పౌరులసభ జరిగి సానుభూతి తీర్మానం ఆమోదింపబడెను. శ్రీయుతులు ఇస్మాయిల్ సాహేబు, రావి చినమ్మయ్య, యం. బగవపున్నయ్య, వి కనకసుందరం, పి. రామారావుగార్లు మాట్లాడారు.

కొండితోపులో సానుభూతి సభ

చెన్నపురి ఆంధ్ర హరిజనసంఘంవారు 24 వ తేదీ సాయంకాలం 5 గంటలకు శ్రీ కర్రా రాఘవయ్యగారి అధ్యక్షత క్రింద సమావేశమై శ్రీమతి కస్తూరిబాయిగారి మరణమునకు వగచుచూ మహాత్ముని దుఃఖములో పాల్గొనుచు వారికి సానుభూతిని అందజేయుటకు తీర్మానించిరి.

గూడూరు

ఫిబ్రవరి 23.— కస్తూరిబాయి గాంధిగారి నిర్యాణానికి విచారసూచకముగానగరములో అంగళ్ళు అన్నియు మూయబడినవి విద్యార్థులు పూర్తిగా బడిమానివేసిరి మైకాకంపెనీలు అన్నీ మూసివేయబడినవి సాయింకాలం వుత్సవము జరిపి సభచేసి శ్రీ ఏ. యం సాంబశివరావుగారి అధ్యక్షతను సానుభూతి తీర్మానం గావించిరి.

24-2-44 తేదీ గూడా మైకాకంపెనీలు మూయబడి సానుభూతి తీర్మానములు చేసిరి

ఆర్యవైశ్య యువజన సంఘం తరపున కస్తూరిబాయి గాంధీగారి మరణమునకు విచారసూచకముగా సగుటూరు వెంకటకృష్ణ గుప్తగారి అధ్యక్షతను సానుభూతి తీర్మానం గావించిరి.

అవనిగడ్డ

ఫిబ్రవరి 24 —శ్రీమతి కస్తూరిబాయి గాంధీగారి మరణసందర్భమున అవనిగడ్డలో బోర్డు హైస్కూలు బాలురందరు తమ సానుభూతి తెలుపుచు పాఠశాలకు వెళ్లుటమానిరి దుకాణములుగూడ మూయబడినవి

నూళ్లూరుపేట

ఫిబ్రవరి 24 —కస్తూరిబాయి మరణమునకు సంతాపము తెలియచ్చుటకుగాను ఈ దినం నూళ్ళూరుపేటలో అంగళ్ళు మూయబడినవి. ఊరంతయు దుఃఖాక్రాంతమైయున్నది.

తాడిపత్రి

ఫిబ్రవరి 24:—శ్రీమతి కస్తూరిబాయి గాంధి మరణమునకు సంతాపము తెలుపుచు, యీ పుర జవుళి వ్యాపార సంఘమువారు తమ దుకాణములను మూసిరి. ముఖ్యముగా మహమ్మదీయుల అంగళ్లు కూడ ఎక్కువగా మూయబడినవి. శ్రీ రాయలసీమ మూల ఖాదీ ప్రతిష్ఠాపనమువారు పూరేగింపులో శ్రీమతి కస్తూరిబాయి గాంధిగారి మరణమునకు సంతాపము తెలుపుతూ గ్రామం అంతయు తిరిగిరి.

సాయంకాలము గాంధిజండావద్ద బహిరంగసభ యేర్పాటు చేయబడెను. సానుభూతి తీర్మానము జరిగెను.

తిమ్మనచర్ల వర్తకులు కస్తూరిబాయిగారి మరణవార్త విని తమ అంగళ్లన్నియు మూసి వైచి వ్యాపారము నిలిపిరి.

పునాదిపాడు హైస్కూలు విద్యార్థులు తమ విచారమును సానుభూతిని ప్రకటించుచు గాంధిమహాత్మునికి తంతినంపిరి.

బందరు పత్రికారచయితల సానుభూతి

బందరు, ఫిబ్రవరి 26 —

బందరు పత్రికారచయితలు ఆంధ్ర రాష్ట్ర పత్రికా రచయితల ఆహ్వానసంఘంవారు యీ దినం సభచేసి శ్రీమతి కస్తూరిబాయి గాంధిగారి మరణమునకై సంతాపం తెలుపుతూ తమ సానుభూతిని శ్రీ దేవదాస్ గాంధీగారికి తెలియజేయుటకు తీర్మానం గావించిరి. (వ్య. వి)

ఆంధ్ర విజ్ఞానసమితివారి సానుభూతి

ఆంధ్ర విజ్ఞాన సమితివారు నిన్న సాయంకాలం సమితి భవనమున శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణ మూర్తిగారి అధ్యక్షతను సమావేశమై ఈ దిగువ తీర్మానమును ఏకగ్రీవముగా ఆమోదించిరి

"శ్రీమతి కస్తూరిబాయి గాంధీగారు పరలోకంచుటచే ఆంధ్ర విజ్ఞానసమితివారు తమ విషాదమును తెలుపుచు, గాంధి మహాత్మునకు వారికుటుంబమునకు సానుభూతిని తెలుపుచున్నారు. గాంధిమహాత్ముని వెంటనే విడుదలచేసి వారి హృదయభారమును లఘుంచుకొనుటకు అవకాశము కల్పింపవలసినదిగా యీ సమితివారు ప్రభుత్వమును కోరుచున్నారు."

భారత శాసనసభ

1-వ పేజీ తరువాయి

అందుచేత ఘనమైన సేవ చేస్తున్నవారికి సేవకు తగినట్లుగానే న్యాయంజరుగుతున్నది అని సర్ ఎడ్వర్డు బెంథాల్ ప్రకటించెను.

బెంథాల్ 'భీతి'

అసెంబ్లీలో తిరిగి రైలుఛార్జీల పంపకం సంగతి ప్రస్తావింపబడినది ప్రభుత్వం చార్జీలు నాల్గోవంతు పెంచడానికి నిశ్చయించినట్లేనా? అని అబ్దుల్ కయూం అడిగెను. ఈప్రశ్నకు ప్రభుత్వపు సమాధానంపై రైల్వే డిమాండ్లపట్ల ప్రతిపక్ష వర్గముల వైఖరి ఆధారపడివుంటుందని కయూంగారు తెలియజేసిరి.

"నేనీప్రశ్నకు సమాధానం చెప్పవలసరం లేదనుకుంటాను" అని సర్ ఎడ్వర్డు బెంథాల్ బదులు చెప్పగానే పరిశీలనైన సమాధానం మేమే చెప్తాము" అని ప్రతిపక్షవర్గములలో నుండి కేకలు వినిపించినవి.

ప్రభుత్వసభ్యుడు తిన్నగా సమాధానం చెప్పవలసిందని సర్ యామిన్ ఖాన్ విన్నవించెను.

నవ్రాయ్—"ధైర్యంచేసి చెపుదురూ!"

ప్రస్తుతం తన కేమీ ఆవిషయమై చెప్పడానికి సాధ్యం కాదని సర్ ఎడ్వర్డు బెంథాల్ చెప్పెను.

పిమ్మట మొదటి రైల్వేడిమాండ్ వోటింగులో మొదటనే చెప్పినట్లుగా ఉభయపక్షాలకు సమానంగా వోట్లు రాగానే, ప్రెసిడెంట్ తన వోటుకూడా వేసివచ్చి, పొరబాటున తనవోటు ప్రభుత్వ ప్రతిపక్షులకు పోయిందని ప్రకటించెను. ప్రతిపక్షసభ్యులు హర్షధ్వనులు గావించిరి. ఇంతలో తిరిగి తనవోటు సరిగానే ప్రభుత్వపక్షానికే పడిందని తెలియజేసెను.

'మాపక్షాన' వోట్ వెయ్యండంటే 'మాపక్షాన' వోట్ వెయ్యమని బలాత్కరిస్తూ, ఉభయపక్షములవారు రణేకులు జోషి, భాయిపరమానంద, జమ్నాదాస్ మెహతాగారలచుట్టూ మూగిరి. వారు ముస్గరు మాత్రం ఎటూవోట్ చేయక మిన్నకుండిరి.

వయసుమీరిన ఉద్యోగులు

వయసుమీరిన ఉద్యోగులను నౌకరిలో వుంచుకుంటూపోయే పద్ధతిని విమర్శిస్తూ అబ్దుల్లాగారు ప్రవేశపెట్టిన తీర్మానంపై దీర్ఘచర్చ జరిగింది. తీర్మానానికి అనుకూలంగా 44, ప్రతికూలంగా 42 వోట్లు వచ్చినవి.

బిరోషియమలపట్ల ప్రత్యేకాభిమానం చూపుతూ, వయసుమీరినతర్వాతకూడా వారిని సర్వీసులో వుంచుకోవడం సరిగాదనీ, అందువల్ల సర్వీసులను భారతీయం చేయడం వెనకబడిపోతున్నదనీ సర్దార్ శాంతసింగ్ గారు నుడివిరి

ఎవరికైనా సరే శాసనసభాధ్యక్షునికిగాను, వైస్రాయి కార్యవర్గసభ్యునికేగాను ఎవరికీ వయసుమీరిన తర్వాత సర్వీసు కాలం పొడిగింపు చేయరాదని నవ్రాయ్ గారు నుడివిరి.

వయసు మీరిన తర్వాత సర్వీసులో వుంచబడినవారిలో అత్యధిక సంఖ్యాకులు యూరపియను లనీ, ఇందువల్ల జూనియర్ ఆఫీసర్లకు కడుపునుంట కలుగుతుందనీ కామన్ గారు సూచించిరి.

సామ్రాజ్యవాద యుక్తి

రైల్వేలు సామ్రాజ్యవాదానికి పెట్టని కోటలవంటివి గనక అక్కడ భారతీయులను కీలక ప్రదేశాలలో వుంచడానికి బ్రిటిష్ వారికి నమ్మకం కాలదని అబ్దుల్ కయూంగారు ప్రకటించిరి. తగిన తాహతు కలిగి వున్న భారతీయులుండగా, భారతీయేతరులకు రైల్వే సర్వీసులో ప్రవేశమివ్వరాదని కయూంగారివారు. యూరపియన్ ఆఫీసర్లు మహాఅనుభవజ్ఞులైతే, బోనీ వారిని ఇంగ్లండులో వినియోగించుకోరాదు? ఆ దేశంకూడా యుద్ధంలో నిమగ్నమై వున్నదిగదా? అని కయూంగారు ప్రశ్నించిరి.

ఇండియాలో బ్రిటిష్‌పాలనను తీవ్రంగా ఖండించి, ఎవరైనా వచ్చివాళ్లు నుయ్యవలసిందే గాని ఇతరులెవరు బ్రిటిషువారి ప్రకటనలను వాగ్దానాలను విశ్వసింపరని కయూంగారు ప్రకటించిరి.

"ఇది ధర్మయుద్ధమైతే ఇందులో మరి అధర్మం జరుగరాదు. అధర్మమేగనక జరిగేటట్లయితే ఇది ధర్మయుద్ధం కాగు." అని సర్. కోవాజీగారు తెలియజేసిరి

"యుద్ధసంగతి వచ్చిందిగనక మాట్లాడుచున్నాను. లేకుంటే మాట్లాడేవాడిని గాను. నామిత్రులు కొందరు నాకెదటిపక్షంలో వుంటూ వుండగా నిరంతరం యుద్ధం సంగతి గూర్చి పండుకుంటూపోయే విధమేదీ? అని నవాబ్‌జాదా లియాకత్ అలీఖాన్ గారు ప్రశ్నించిరి.

జాతివిభేదంచేసి సర్వీసులో వయసు మీరినవారిని ఇంచుకోడం ద్రోహమని సర్ కోవాజీగారు స్పష్టీకరించిరి.

ప్రభుత్వపక్షీయులు సమర్థించుకుంటూ సర్. ఎడ్వర్డు బెంథాల్ ప్రసంగించెను

71 రైలుబండ్లు ఆగిపోతవా?

నాన్తు వెట్టు రైల్వేలో (పశ్చిమరాష్ట్రంలో వెస్టేరైలుమార్గం) 71 బండ్లను కొన్నకరు నుచేత నిల్పివేసి చేస్తామంటిరిగదా, ఎంతకొన్ను ఎనుమతి అవుతున్నదో చెబుతారా! అని ముస్లింలీగ్ సభ్యుడు ఈసాన్ సేఠ్ తన కోతతీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ప్రభుత్వసభ్యుని ప్రశ్నించెను.

సర్ ఎడ్వర్డు బెంథాల్ "సింహళానికి తప్ప మరెక్కడికి ఎనుమతిలేదు"

గజ్నవీ "ఎన్నాళ్లనుంచీ?"

బెంథాల్ "కొన్ని నెలలుగా"

యుద్ధానంతరం రైల్వేడిమాండ్లు కాపస్తున్నా ఇంకా బొగ్గుపట్టాయి సర్వాటు క్రమంగా లేకపోవడమేమిటి? అని ఈసాన్ సేఠ్ గారు ప్రశ్నించిరి.

12 నెలలకు పూర్వం మధ్యప్రాచ్యం, ఇతర ప్రాంతాలకు పంపించిన కోటి ఏబైటన్లు బొగ్గును మార్కెట్‌లో కొన్నారనీ, దేశం గతి ఏమైనా ఎవరూ లెక్కచేయలేదనీ సర్. ఎ. హెచ్ గజ్నవీగారు ప్రకటించిరి.

పోయిన సంవత్సరం 37,000 టన్నులైతే, జూన్ 1943 నాటికి అంతమయ్యే తర్వాతి సంవత్సరంలో 97,000 టన్నులు (బొగ్గు) ఎనుమతి యైనదని సర్దార్ మంగల్ సింగ్ గారు ప్రకటించిరి.

ఆఖరుకు ఇది రైలుబండ్ల దర్పంలోనుంచి బొగ్గుచెచ్చలోకిదిగింది!, అని సర్ ఎడ్వర్డు బెంథాల్ వ్యాఖ్యానించెను

మధ్యప్రాచ్యానికి, జూలై 1943 నుండి జనవరి 1944 వరకు 13,000 టన్నుల బొగ్గు మాత్రము ఎనుమతైనదనీ. సింహళానికి 64,000 టన్నులు ఎనుమతైనదనీ. మధ్యప్రాచ్యానికి ఎనుమతి క్రమంగా తగ్గిపోతున్నదనీ బెంథాల్ తెలియజేసెను

ఇండియా అవసరములను మొదట గమనించి, పిదపనే ఎనుమతులు చేయబడునని ప్రభుత్వ భృత్యుడు హామీపడెను. కోతతీర్మానానికి అనుకూలంగా 47 వోట్లు, ప్రతికూలంగా 40 వోట్లు వచ్చినవి. ప్రభుత్వపక్షమునకు ఈవిధంగా మరొక పరాజయం కలిగెను.

నేడు అసెంబ్లీలో ప్రభుత్వపక్షమునకు పరాజయం కలిగిన ఇది రెండవ పర్యాయం అసెంబ్లీ తిరిగి సోమవారం సమావేశమవుతుంది.

ఆంజియో అగ్రముఖం పోరాటం

మూడవ పెద్దయుద్ధానికి ఉభయపక్షములు సన్నాహాలు

ఉత్తరఆఫ్రికా, ఫిబ్రవరి 26 —

రాయిటరు ప్రత్యేక విలేఖరి యిట్లు తెలుపుచున్నాడు

ఆంజియో అగ్రముఖం వద్ద ఉభయపక్షములవారు మూడో పెద్ద యుద్ధానికి సన్నాహాలు జరుపుచున్నందున సంచలనము ఎక్కువగుచున్నది పోరాటం స్తంభించి ఈనాటికి ఆరు రోజులు అయినది. ఇపుడు మళ్ళీ యుద్ధ సన్నాహాలు పెద్ద ఎత్తున జరుగుచూ ఉభయపక్షములందు సంచలనము ఎక్కువగుచున్నది.

జర్మనుసేనానికి కెస్లెరింగ్ 150,000 సేనను ఆయత్తపరుస్తున్నాడు. జర్మనులాళ్లకి యీమారు బలవత్తరముగా నుండగలదని భావించియే జనరలు క్లార్కు అందుకు సంసిద్ధముగా తన సేనలను కేంద్రీకరించుచూ రక్షణలను బలపరుస్తున్నాడు. మిత్రసేనలకు సప్లయిలుకూడా బాగానే అందుచున్నవి.

ఆంజియోవద్ద సుమారు 7½ మైళ్ల విస్తీర్ణములో జర్మనులు మిత్రస్థావరాలపై జరిపిన దాడుల ఉద్వేగం తగ్గినప్పటికి జర్మనులు కొద్దిగా కొద్దిగా దెబ్బ తీస్తూనే యున్నారు. గనుక మిత్రసేనలు ఊపిరి తీసుకొనుటకు ఎక్కువ వ్యవధి యివ్వబడకున్నది మిత్రసేనలు శత్రువు మీద ఫిరంగులను ఎడతెగ కుండా కాలుస్తూ చీదరపెట్టున్నారు.

ఫిబ్రవరి 23 వ తేదీ రాత్రి ఆంజియో లేవుమీద ఒకశత్రు జలాంతర్గామి దెబ్బతీయుటకు ప్రయత్నించెను. పన పహారానావలు ఆశత్రు జలాంతర్గామి ప్రయత్నమును ప్రతిఘటించెను.

అష్టమసైన్యంలో భారతీయసైనికులు పంచమసేన ఫ్రెంచి సైనికులకొన్ని శత్రుదాడులను తిరుగగొట్టిరి. అన్నిరంగాలలో పహారాసంచలనమే ఎక్కువగా నుండెను.

జర్మను నష్టాలు

జనవరి 22 వ తేదీని ఆంజియో వద్ద పోరాటం ప్రారంభమైనదానినుండి జర్మనులు 15000 మంది నష్టమైరి. వారిలో 2816 ఖైదీలుగా దొరికిరి.

కాసినోవద్ద స్థితి అస్పష్టముగా నున్నది.

కాసినో చుట్టుప్రదేశమున పరిస్థితి యింకా అస్పష్టముగానే యున్నది. ఆ రైల్వే స్టేషను దక్షిణమువైపుగా మిత్రసేనలు పనుకకు నెట్టబడిన తరువాతనుండి విశేష యుద్ధచర్య లేమీ జరుగలేదు

కలెక్టరు, పోలీసు అధికారి బదర్పు

ఆగస్టు అల్లరుల పర్యవసానము

కా, ఫిబ్రవరి 26 —

ఆగస్టు అల్లరుల సమయమున శ్రీనిగాము గారు బాలియా కలెక్టరుగానూ, రయూజుద్దీన్ అహమ్మద్ గారు బాలియా పోలీసు సూపరింటెండెంటుగానూ వుండిరి. నిగాము గారిని ఐ. సి. ఎస్ నుండి యు, రయూజుద్దీన్ గారిని ఇండియన్ పోలీసు సర్వీసునుండియు ఇండియా మంత్రి తొలగించెను ఈ యిరువురు అధికారులు సస్పెండ్ చేయబడినారు. (అ. ప్రె.)

దలైలామా కాశీయాత్ర

కా, ఫిబ్రవరి 26 —

టిబెటుదలైలామా త్వరలో కాశీ, సారనాథ్ యాత్ర గావింపనున్నారని తెలియుచున్నది. అ ప్రె

క్రైస్త్రా ఉపయోగంబు

అన్ని దగ్గులను నివారించు కానుదు

40 మాత్రలపెట్టె 1-2-0

శెనెంపిల్ ప్యాకెట్ 0-1-0

పిల్లలు అందరు నిర్భయముగా వాడవచ్చును

పిల్లలకు దగ్గులక్షణము మైనదా

స్టాకిస్టులు, మలకెమికో బెజవాడ.

ట్రావెలింగు మద్రాస్ & అరుణాచలవారివీధి

వేజెంటులకావెను త్రిప్ల

8-వ రైతుప్రదర్శనము

శివరాత్రినాడు గోవాడలో ప్రారంభమైంది

ఫిబ్రవరి 21. గుంటూరుజిల్లా రైతుసంఘం తరఫున మహామహోపాధ్యాయుల ఎనిమిదవ రైతుప్రదర్శనము, నిన్న శివరాత్రినాడు, గుంటూరు పురపాలక సంఘాధ్యక్షులు రావుబహదూర్ తెల్లాకుల జాలయ్యశ్రేష్ఠిగారు ప్రారంభించిరి. గుళ్లిని మునస్వామి నాయుడుగారి స్మారకహాలుముందు శ్రీ జాలయ్యశ్రేష్ఠిగారు రైతుపతాకారోహణోత్సవము జరిపిరి.

జాలయ్యశ్రేష్ఠిగారికి, తెనాలి రివిన్యూ డివిజనల్ ఆఫీసరు మహమ్మద్ రహీంతుల్లా సాహెబ్‌గారికి స్వాగతపత్రం సమర్పించిరి. తరువాత ఆలపాటి సూర్యనారాయణగారు సభికులకు స్వాగత మొసగుచు ఇట్లుపన్యసించిరి

స్వాగతోపన్యాసం

ఈ ప్రదర్శనము ప్రారంభించి పదేండ్లు పూర్తి అయినవి. మా పదేండ్లకృషికి ప్రతిబింబాలే అని చెప్పాలి — యీ నాడాంధ్రదేశంలో జరుగుతూన్న పశుప్రదర్శనాలన్ని. పాల్గొనువారు పందులుగా ప్రాధాన్యమిచ్చుటవలన ప్రదర్శనాదర్శము సంపూర్ణపలవంతము కాలేదు.

మన దేశంలో 18 కోట్లకు పైగా పశువులున్నాయి.

అంటే ప్రపంచపశుసంతతిలో యిది మూడోవంతు. ఈపిప్పులో వందయకరాలకి 25 పశువులుంటే మనదేశంలో వందకి 67 అంటే యితరదేశాల్లో 25 పశువుల మేత మనదేశంలో 67 పశువులు మేస్తున్నయి చూడండి మన పశువుల దౌర్భాగ్యం! మన దేశంలో నూటికి 70 పశువులు పాలిచ్చువి యిచ్చేవికూడా రోజుకు పానున్నర పాలే యిస్తున్నాయి. కాబట్టే జర్మనీ 2½ కోట్ల పశువులనుండి మన 18 కోట్ల పశువులపాలను పిండుతోంది!

మైసూరులో టిప్పుసుల్తాను యుద్ధానికి తోడ్పడ్డయెద్దు లున్నాయి ఇప్పుడివి వడిగానడిచి బండిపనిమాత్రం చేస్తున్నాయి కోయంబత్తూరుజిల్లాలో 'కంగాయం' పశువులున్నాయి. ఇవి ఊరకుమాత్రం పనికివస్తాయి, కాని ఉపయోగం తక్కువ. బిరాపట్టణం, నెల్లూరుజిల్లాలలో కొంతభాగంలో మేతతక్కువతనే చిన్న యెద్దులున్నాయి

'కిన్‌కిందా' 'శాహివాల్' జాతిపశువులు పాలు హెచ్చుగా యివ్వగలవు గాని పనికి అంతగా ఉపయోగించవు. ఈమధ్య ప్రభుత్వంవారు మిశ్రమజాతి పశువులను తయారుచేశారుగాని ఫలితంమాత్రం అంతగా కన్పించలేదు. ఇందువలన అసలుజాతి పశువులనే ఆయా ప్రదేశాలకు తీసుకెళ్లి ఆమేతకూ, ఆ పరిస్థితికి అలవర్చి పోషించినందువలననే వుపయోగముంటుంది విశదమైంది. మన గుంటూరు సీమలోనూ ఆంధ్రదేశంలో మరికొన్ని జిల్లాలలోనూ అందమునకూ పాలకు, పనికి బాగా పనికివచ్చే బంగారుజాతి పశువులున్నాయి. ఈజాతిపశువుల నభివృద్ధిపరచి పోషించి హెచ్చుపాలు పొందునట్లు చేయుటయే యీ ప్రదర్శనోద్దేశము ప్రావిన్షియల్ డైరీ అండ్ క్రేమింగ్ కమిషనర్ ప్రావిన్షియల్ వైస్ట్రాక్ ఇంప్రూవ్‌మెంట్ బోర్డులద్వారా పశువుల విషయములో తీసికొన్న శ్రద్ధను మనము గ్రహించి ఆ సంఘాలద్వారా మనము పొందవలసినంత లాభాన్ని పొందుటకు ప్రయత్నించాలి.

మనం పశువులతో పాటు గొర్రె మేక జాతులనుకూడా మేపి పాలు ఉన్ని వగయిరా ఉపయోగాన్ని పొందవచ్చును. పిల్లితో పాటు కోళ్ల పరిశ్రమ కూడా రైతులకు ఆర్థికముగా సహకారి కాగలదు. రైతులకు కేవలపరిశ్రమవల్ల కూడా తక్కువ పెట్టుబడితో కొంత ఆర్థికలాభం కలుగుతుంది. ప్రతిరైతూ ఒక తేనెటగల పెట్టెను సంపాదించిన చాల ఉపయోగపడుతుంది.

పట్టు తయారుచేయుట, త్రాళ్లు పేనుట మొదలుగాగల గృహపరిశ్రమల విషయంలో కూడా శ్రద్ధతీసికోవాలి. మన ప్రదర్శనంలో పశువులు చేసేపనిముట్లతోపాటు, వ్యావసాయిక వస్తువులకు, చిత్తనములకు, ఎరువులకు కూడా ప్రోత్సాహమిచ్చుచున్నారు ఈ విషయంలో రైతు లింకను హెచ్చు శ్రద్ధ తీసికోవలసి యున్నది.

గుంటూరు పురపాలక సంఘాధ్యక్షులను శ్రీ తెల్లాకుల జాలయ్యశ్రేష్ఠిగారు పశుప్రదర్శన ప్రారంభోత్సవము జరుపుచూ, "నేను వర్తకుడిని వ్యవసాయమన్న నాకు తెలియదు. రైతు పండించుపంటను యితర ప్రదేశములకు సరఫరాచేయు వృత్తికి సంబంధించిన వర్తకంలోనివాడను. దేశమునకు రైతు వెన్నెముక వంటివాడు. రైతు ఆర్థిక స్థితి మంచిస్థితిలోయున్న దేశము సిరిసంపదలతో వుండును. రైతు స్థితి సరియైన స్థితిలో లేకపోయిన దేశము దరిద్రస్థితిలో వుండును. కరవుకాటకములు వచ్చిన ఆలావచ్చుటయే నిదర్శనము రైతుస్థితిబాగులేదని తెలుసుకొనుటకు. ఇతరదేశములోయున్న రైతుకంటె మనదేశ రైతు చాలా కష్టస్థితిలో యున్నాడు యితరదేశములలో రైతు పండించుపంటకు ప్రభుత్వమువారు సరిగ్రహవచ్చునట్లు మార్కెటుబోర్డులను నడపించుచూ వారికి అన్ని సౌకర్యములు గలుగజేయుచున్నారు గాని మనదేశములో ఆ పరిస్థితిలేదు. ప్రభుత్వమువారు రైతు ఆర్థికవృద్ధికి తగ్గట్టి దేశసౌభాగ్యమునకు పూనుకొనవలయును. రైతు అన్ని మేలుకు పునాది గట్టిపడితే దేశము అయిన మేర నిలువగలదు. ఆర్థిక పరిస్థితి బాగులేని భారతదేశ వ్యవసాయోన్నత్యమును పురస్కరించి బ్రిటిషు ప్రభుత్వమువారు రవి అస్తమించని బ్రిటిషు సామ్రాజ్యమును గౌరవమునిలబెట్టుకొనవలయును. బ్రిటిషువారు భారతదేశ సౌభాగ్యమును దోచుకొని పోవుచున్నారని సర్వత్ర ప్రచారము కలదని విశ్వసించుచున్నాను." అని చెప్పిరి

కవి

ఆంధ్రశబ్ద చింతామణి

బాలసరస్వతి రచించాడా

శ్రీ ప్రభాకర శాస్త్రిగారి ప్రసంగం

తిరుపతి, ఫిబ్రవరి 21.— 20-2-1944 వ తేదీ శ్రీ వేంకటేశ్వర కళాశాలాంధ్ర విద్యార్థి సంఘపక్షాన వి. రామానుజస్వామి, ఎం. ఏ. గారి యాధ్యక్షతన ప్రభాకర శాస్త్రిగారి నన్నయ పూర్వపు వాఙ్మయమును గూర్చిన సైద్ధాంతిక యుపన్యాసము జరిగినది 16-వ శతాబ్ది తుదినుండి తెలుగునకు సంస్కృతమున వ్యాకరణముల రచనలు సాగినవి ఆంధ్రశబ్ద చింతామణి అధర్వణకారికత్రిలింగ శబ్దానుశాసనము అనోక్తజఖక్కి కవిఖల్లట ఖక్కి ఆంధ్ర శబ్దానుశాసనము వైకృత సంధికి అసాధారణ పండితీయము ఆంధ్రకౌముది హరికారికలు అని పేర్లుగల యీ గ్రంథములన్నియు తొలిదు ఆంధ్ర శబ్ద చింతామణి ప్రక్రియ ననుసరించినవనియు ఆంధ్రశబ్ద చింతామణి పరిభాషపదనామాలు శతాబ్ది తుదినుండి వెలసినదేకాని యంతకు ముందు గ్రంథములలో నన్నగా కవిజనాశ్రయ, ఆంధ్రభాషాభూషణ, కావ్యాలంకారచూడామణి, ఛందోదర్పణ, కవిలోకచింతామణి, సులక్షణ సారాది గ్రంథములలో గానరావనియు, - చిన్నయసూరిగారు బాలవ్యాకరణము ప్రకటించినవారియింటనుండి సూత్రాంధ్ర వ్యాకరణ, సంస్కృత సూత్రాంధ్ర వ్యాకరణ, పద్యాంధ్రవ్యాకరణాదులు వారి యంతరము వెల్వడినట్లు- బాలసరస్వతియే ఆంధ్రశబ్ద చింతామణ్యాధర్వణకారికలను సూత్ర తత్పరిశిష్టములను బోలె రచించి ప్రకటించియుండవచ్చుననియు గ్రంథ గౌరవమునకై యతడవానిని నన్నయాధర్వణుల పేళ్లి ప్రకటించియుండవచ్చుననియు, నతనియింటనుండియే, అప్పకవి కథిక బాలాజ్ఞోకముల ప్రతియు, అహోబలపతి కింకొక ప్రతియు లభించియుండవచ్చుననియు అహోబలపతి బాలసరస్వతి చేతిత్రాతప్రతిని యధికార్యలతో గల దానిని తానెత్తగినట్లు తేల్చుకొనవలియు, ఆంధ్రశబ్ద చింతామణి లక్షణము చాలపట్టుల నన్నయాదులభాషకు దరిపడదనియు నా విషయములను మఱొక యుపన్యాసమున జర్చింతుమనియు చెప్పి.

వార్షికోత్సవములు

సంధ్యాల

స్థానిక ఉన్నతి పాఠశాల 29వ వార్షికోత్సవం కర్నూలు జిల్లా కలెక్టరు యం. యం. శేషాద్రిగారి అధ్యక్షతను 21 వ తేదీన జరుపబడినది.

భీమవరం

శ్రీ మాతా కా ప్రాథమికోపాధ్యాయుల యూనియన్ తృతీయ వార్షికోత్సవం కృష్ణాకృష్ణం గ్రామములో జిల్లా విద్యాశాఖాధికారి జి. కృష్ణమూర్తిగారి అధ్యక్షతను జరిగింది.

రాజమహేంద్రవరం

ఫిబ్రవరి 25- పట్టాభి కమ్యూనిస్టు పార్టీ వారి యాజమాన్యమున 24 వ తేదీ రెడ్ ఆర్మీవారి వార్షిక దినోత్సవం జరుపబడింది.

ఏలూరు

ఫిబ్రవరి 25.—నిన్న సాయంకాలం పట్టాభి కమ్యూనిస్టుపార్టీ విద్యార్థి సంఘం ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ యువజన సంఘము యాజమాన్యము న రెడ్ ఆర్మీ 26 వ వార్షికోత్సవం జరుపబడింది.

ప్రభుత్వోద్యోగిని ఆటంకపఱచినందుకు 2½ నెలలు కఠినశిక్ష

మదనపల్లి, ఫిబ్రవరి 25.— డి. ము. కోర్టు అమీనాను ఎదిరించినందుకు, జప్తుచేసిన పశువులను విడిచిపుచ్చినందుకు, ప్రభుత్వోద్యోగి తన విధులను నిర్వర్తింపజేయనీక అడ్డుతగిలినందుకుగాను వాయల్‌పాడు తా. యర్రంపేటపల్లె గ్రామంకరణం కాకులారం నారాయణరెడ్డికి, అతని తల్లికి లక్ష్మమ్మకూ, అతని సోదరుడు నల్లయ్యకూ రెండున్నర నెలలు కఠినశిక్షను జరిమానాలను విధించి సబ్ మేజస్ట్రీటుగారు విధించిరి. ముద్దాయిలు మదనపల్లి జాయింటు మేజస్ట్రీటుగారి కోర్టులో అపీలు చేయగ, న్యాయస్థానాన్ని కరిగనిక్షను ఖాయపరుస్తూ జరిమానాలను మినహాయించిరి (స్వ. వి.)

పరాపరవిద్యలు పరస్పర విరుద్ధములు కావు

శ్రీ కాశీ కృష్ణాచార్యులవారి ఉద్బోధ

బందరు, ఫిబ్రవరి 21:— "పరాపరవిద్యలు రెండున్నటికిని పరస్పర విరుద్ధములు కావు. రెండును పరస్పరానుబద్ధములు ఇవి యేవైదికవిద్యానమయొక్క మూలసూత్రము" అని శ్రీ కాశీ కృష్ణాచార్యులవారు నిన్నటిరోజున, గోదావరిపేటలోని శ్రీఆంజనేయస్వామివారి ఆలయమందు సభ్యసంచుచు ఘంటాపథముగా వాక్రుచ్చిరి.

శ్రీ ఆచార్యులవారు ప్రపంచమందుగల విద్యలను విభజించుచు, పరవిద్య యనియు, అపరవిద్య యనియు, వేదపురుషుడు దీనిని విభజించి చెప్పె ననియు, లౌకికప్రపంచపరముగా నన్వయించినస్థితి అపరవిద్యయు ననియు, ఆధ్యాత్మికదృష్టితో నన్వయించినపట్ల అదియే పరవిద్య యనునియు సెలవిచ్చిరి. ఇట్టి విద్యయే వైదికవిద్య, విజ్ఞానము. విద్యలు రెండు లేవు. చెప్పిన విషయము సుదాహరించుచు, వైద్యుతిసంధానం" అను ప్రకరణమును నిర్వచించి యింధుగల విద్యుద్విద్యను భరద్వాజాదులు గౌతికసృష్టి కన్వయించి లెక్కలేని ప్రకృతి శాస్త్ర పరిశోధనలను చేసి "సౌదామినీకళ" మున్నగు అమూల్య గ్రంథములను రచించి అపరవిద్యను పెంచి, పెద్దదానిని చేసి, ఆధునిక ప్రకృతిశాస్త్రజ్ఞుల ఊహాకందరాని, అనంతాశ్చర్యకమగు ప్రకృతి చిత్రములను నిర్మించి అనేకయంత్రములను నిర్మించిరి.

ఆవాక్యములనే ఇరువురు అపరవిద్యపరముగా నన్వయించి ఆత్మవిద్యను మనకు ప్రసాదించిరి. కాన వైదికులు యీ అమూల్య గ్రంథములు సంపాదించి పరిశోధించి మన పూర్వుల మహత్తర మగు ప్రతిభను తెలిసికొని వేదాంత విజ్ఞానమన్న ప్రకృతి విజ్ఞానమును అలవరచికొనినచో, సంపూర్ణ మగు విద్య యగునని గ్రహింపవలయు నని ప్రోత్సహించిరి.

వివాహాలు

రాజమహేంద్రవరము

శ్రీ మంత్రిప్రగడ సాంబశివరావుగారి మనుమడు శ్రీ ఆడపికొలను వేంకటశేషాచలపతిరావుగారికిని, కాట్రు రాయవరపు అక్కిరాజుగారి కుమార్తె శ్రీమతి కస్తూరికిని 19-వ తేదిని పుట్లటికుర్రులో వివాహము జరిగెను

చీరాల

శ్రీయుత మువ్వల చిన వెంకటేశ్వరులు శ్రేష్ఠిగారిపుత్రిక సత్యవతికిని, పెనుగొండ సుబ్బరాయుడు శ్రేష్ఠిగారి కుమారుడు వెంకటసూర్యనారాయణ రావుకున్నూ, శ్రీమాన్ బొల్లి లక్ష్మయ్యగారి మనుమరాలు పరమేశ్వరమ్మకును, చామర్తి మల్లికార్జునుడు శ్రేష్ఠిగారి కుమారుడు సత్యనారాయణకున్నూ వివాహములు జరిగినవి.

కర్నూలు

కర్నూలు బట్టాపెరా కంపెనీ డివిజనాధికారి కింగోంటుగా పనిచేయుచున్న శ్రీ ఎ. నాగరాజన్ కును కీ॥ శే॥ ధరణివరం కృష్ణమాచార్యుల మనుమరాలను బా॥ ఇందిరాబాయికిని వివాహం బళ్లారిలో జరిగింది. ఆ సందర్భమున కర్నూలు నాగేశ్వరరావు హరిజన వసతి గృహమునకు వరుడు 50 రూపాయలు విరాళమొసగిరి.

ఉపనయనం

గానసుధాకర మంగళంపల్లి బాలమురళీ కృష్ణుని ఉపనయన మహోత్సవం జెజవాడలో వాకిగృహమందు 14,నుండి 18 వరకూ జరిగింది. పలువురు గాయకప్రముఖులు పాల్గొన్నారు. ఆంధ్రప్రముఖులు పలువురు ఆశీర్వదించుచూ జాబులువ్రాసిరి.

శివరాత్రి ఉత్సవము

కోటప్పకొండ, మహానంది, గోదావరి, కాళహస్తి మున్నగుచోట్ల శివరాత్రి ఉత్సవములు శాంతముగా, సవ్యంగా జరిగినవని వార్తలు వచ్చినవి.

చిక్కాలలో శివదేవస్వామి ఉత్సవములు 20 నుండి 5 రోజులు జయప్రదంగా జరిగినవి

ద్రాక్షారామ

స్థానిక శ్రీ మీశ్వరస్వామివారి దేవస్థానంలో శివరాత్రి మహోత్సవం ఎక్జిక్యూటివ్ ఆఫీసరు గుత్తి లక్ష్మీనరసింహంగారి ప్యావేక్షణ క్రింద జయప్రదంగా జరిగింది.

నర్సరావుపేట

ఫిబ్రవరి 21 — కోటప్పకొండవద్ద శివరాత్రి ఉత్సవసందర్భమున అగ్రకుల్చరల్ సోసైటీ వారు గారు పార్కని వ్యావసాయిక వస్తుప్రదర్శనమును ఏర్పాటు చేశారు

చికాకోలు

శ్రీకాకుళంలోని వివిధ శివాలయములందు శివరాత్రి ఉత్సవములు జయప్రదంగా జరుపబడినవి.

రాష్ట్రవార్తలు

(మా విలేఖరుల వద్దనుండి)

ఆదవాని

ఫిబ్రవరి 25.—పట్టణమందలి విద్యుచ్ఛక్తిదీపములు ఎంచేతనో వెలగడంలేదు. కాని సినిమా ప్రదర్శకులు ప్రదర్శన వేళను పెంచినారు. ప్రజలు ఆశ్చర్యపడుచున్నారు.

మదనపల్లి

ఫిబ్రవరి 25.—హైదరాబాదు రాష్ట్రం నుండి మదనపల్లికి కాయధాన్యం దిగుమతి చేయబడినది: ఈ ధాన్యాలను సహకార సంస్థ డిపోలద్వారా అమ్మకం చేస్తారు.

నంద్యాల

ఫిబ్రవరి 23 -సువార్త ప్రచారక సంఘం వారి యాజమాన్యమున యేసుక్రీస్తు జీవితమును గూర్చి బెజవాడవాస్తవ్యులు శ్రీ మోహన్ భాగవతార్‌గారు శనివారంరాత్రి హరికథ చెప్పారు

ధర్మవరం

ఫిబ్రవరి 24:—స్థానిక ఉన్నత పాఠశాల తెలుగు పండితులునూ, ఆంధ్రపత్రికా విలేఖరి జనకులునూ అయిన సజ్జనుంటరంగాచార్యులుగారు నిన్న వుదయం పరమపదించిరి.

శ్రీకాకుళం

ఫిబ్రవరి 24.—విశాఖపట్నము జిల్లా బోర్డు అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శిగారు 20 వ తేదీ ఇచటికివచ్చి సంతలు వగైరాలు వేలములు జరిపిరి.

మాధవరం

అఖిలభారత రైతుమహాసభను గురించి జిల్లా రైతుసంఘ ప్రధాన కార్యదర్శి అన్నె వంకటేశ్వరరావుగారి నాయకత్వాన దండగడ మాధవరములలో బహిరంగసభలు జరిపినారు.

ఎలమర్రు

అఖిలభారత రైతుమహాసభకు విరాళాలు వసూలుచేయడాని కిచ్చటికివచ్చిన కొత్తూరు సుబ్బారావు, గద్దె లింగయ్య చౌదరిగార్లు ఆం॥ రా॥ రైతుసంఘం చేస్తూన్న కృషిని గురించి బహిరంగసభలో ఉపన్యసించారు. ఒక వెయ్యి రూపాయలు వసూలు చేసుకొన్నారు.

రాజమహేంద్రవరము

ఆంధ్రాపేపరుమిల్సు కార్మిక సంఘం జనరల్ బాడీ మీటింగు 25 వ తేదీన శ్రీ ప్రభాకర్ రావుగారి అధ్యక్షతను జరిగింది.

చీరాల

ఫిబ్రవరి 22 —గతంత్రి మువ్వల చిన వేంకటేశ్వర్లుశ్రేష్ఠిగారు రెండు కుమార్తెల వివాహ సందర్భమున పండిత దోమా వెంకటస్వామిగుప్తగారిచే అష్టావధానం జరిపించి మూలపవహార్లిచ్చి వారిని సత్కరించిరి.

చిదిళేశ్వరపురం

ఫిబ్రవరి 27 — బెంగాలు ఉపద్రవపీడితుల సహాయార్థం గ్రామీయులు నేటివరకూ 128 రూపాయలు వసూలుచేసి బెంగాలు రిలీఫ్ కమిటీవారికి పంపినారు.

పాడేరు

విశాఖపట్నం జిల్లా పాడేరు పార్టీ క్లబ్ సభ్యులు, అధ్యక్షులూ అయిన డాక్టరు ఎ. వి. నాగరాజన్‌గారు సైన్యంలో ఉద్యోగం పొందిన సందర్భమున వారి గౌరవార్థం ఫేర్‌వెల్ సభ ఆఫీసరు ప్రయత్నవరసంహాస్వామిగారి ఆధిపత్యము క్రింద పిడోర్కలపంపు జరుపబడింది.

తిరుపతి

ఫిబ్రవరి 27 - నిన్న సాయంత్రం చిత్తూరు జిల్లా యుద్ధప్రచారకులసభలో ప్రధాన మంత్రి యన్ ముత్తయ్య ముదలియార్‌గారు కాంగ్రెస్ ముస్లింలీగులు గాక మరోపక్షం ఏర్పడవలసిన అవసరం వుందంటూ ప్రసంగించారు. సీలం రంగనాథంగారు అధ్యక్షత వహించారు.

నేటివుదయం దేవస్థాన కమీషనర్ కిషన్ బహదూర్ బండారి రామనాయుడుగారి అధ్యక్షతను జరిగిన సభలో మాజీమంత్రి ఎ. టి. రాజన్‌గారు తరపదార్థుల సమస్య, ధరల కంట్రోలు మున్నగు విషయముల గురించి ఉపన్యసించిరి.

నిడదవోలు

ఫిబ్రవరి 22 ఈ గ్రామంలో స్వాతంత్ర్య వజోత్సవసందర్భమున అరెస్టు కావడమ మీరా, వాడ్లపర్తి నరసింహారావు, శ్రీ పరదూరి ఆనందరావు, సామన ప్రభాకరరావు, చేకూరి కాంతారావు, కొత్తూరి సుబ్బారావుగార్ల విడుదల నిమిత్తము జామీను పిటిషను దాఖలు చేయగా కొన్నవారు సబ్ మేజస్ట్రేటుగారు జామీను పైకదుపు చేయుటకు నిరాకరించిరి. సెషన్సు మేజస్ట్రేటు కోర్టుమళ్లీ జామీను నిమిత్తము తిరిగి అప్పీలు చేయవలసినది.

సమావేశాలు

[illegible] 84 వ [illegible] వార్షికోత్సవము వార్షిక సభ తేదీ డాక్టరు యన్ [illegible] పెద్ద డి గారి అధ్యక్షతను జరుగును.

తెనాలి తాలూకా ఆంధ్రజన కార్యకర్త సమావేశం 4 వ తేదీ మధ్యాహ్నం కన్యకాపరమేశ్వరీసత్రములో తెనాలిలో జరుగును

12 వ ఆంధ్రరాష్ట్ర ఆదిమాంధ్ర మహాసభయు, 13 వ పశ్చిమ గోదావరిజిల్లా ఆదిమాంధ్రసభయు కొప్పర్రులో మార్చి 25, 26 తేదీలలో జరుగుతవి

తెనాలి తాలూకా గ్రంథాలయ సంఘ పాలకవర్గ సమావేశం 29 తేదీ తెనాలి కన్యకా పరమేశ్వరీసత్రంలో మధ్యాహ్నం 2 గంటలకు జరుగుతుంది

వంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవము ఏప్రిల్ 2 వ తేదీ నుంచి 10 వ తేదీవరకు జరుగును.

ఆంధ్రదేశంలోని ఓరియంటల్ ఇన్‌స్యూరెన్సు కంపెనీ ఏజంట్సు సమావేశం మార్చి 1, 2 తేదీలలో గుంటూరులో జరుగును.

గ్రంథాలయ స్థాపన

శ్రీకాకుళం-మునిసిపల్ హైస్కూలులో 20 తే॥ మల్లిమడుగుల కోదండరామస్వామిగారి అధ్యక్షతను హిందీ ప్రచారకుల హిందీ భాషాభిమానుల సభజరిగింది. హిందీ గ్రంథాలయమును స్థాపించుటకు తీర్మానించబడెను

మదరాసు రేడియో

28-2-1944 సోమవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ 8.30, మ. 1-0 సి. ఆర్. ఎక్సెర్సైజ్ (వీణ కార్యక్రమం) 1.40 రికార్డులు 2.10 యస్. ఆర్. రికార్డులు సా 5-30 సరస్వతీ [illegible] 6.40 జంధ్యాలమ్మోకనం. 8.0 ప్రేమదాధన (విజయపురం యువరాజు తెలుగునాటకం) 8.15 పిల్లి ధారీమా ఆర్కెస్ట్రా 8.40- గోస్వతి [illegible] 10.0 మ్యూజిక్ రికార్డులు

మదరాసు 2 ఉ 7.40, మ 2.5 తెలుగులో వార్తలు. సా. 6-40 రంగస్థలగానము 7.0 [illegible] ప్రవచనము - [illegible] (శ్రీ [illegible]) 7.10 గ్రామీణులకై తెలుగులో ప్రసారం.

బెల్లం ఎగుమతి

వెన్నరాష్ట్రంలో బెల్లంఉత్పత్తి అదనంగానుండ, కనుక యితరరాష్ట్రములకు ఎగుమతికై అసిస్టెంటుమార్కెటింగు ఆఫీసరు నిరయించిన గరిష ధరలకు, అతను చెప్పిన చోట్లకు వ్యాపారస్తులు ఎగుమతిచేసుటకు పెర్మిటులు సంపాదింపవచ్చునని, రివెన్యూ బోర్డువారు ప్రకటించుచున్నారు.

20 వ తేదీన వుయ్యూరులో రైతుసంఘ కార్యకర్తలు సమావేశమై గన్నవరం తాలూకా రైతుసంఘమును పునరుద్ధరించుటకు తీర్మానించును, తాత్కాలిక సంఘమునకు వెల్లంకి పూర్ణచంద్రయ్యగారిని అధ్యక్షులుగానూ, బల్లగిరి రామస్వామిగారిని ప్రధాన కార్యదర్శిగానూ ఎన్నుకొన్నారు.

హాంగ్‌కాంగ్ పడిపోయిన కొన్నాళ్ల తరువాత—చరిత్రలో యెక్కడా కని విని యెరుగనటువంటి దారుణమైన క్రౌర్య విధానాన్ని జపానువాళ్లు ప్రారంభించారు ప్రతిరోజూ ఉదయం నిరాయుధులైన 400 మంది చీనావారిని కింగ్స్ పార్కులోకి మందలాగునా తోలుకొని వెళ్లేవారు జపాను ఉద్యోగులు వారిని కత్తులతో తలలు నరికి చంపేవారు ఇది సైనికోద్యోగులకు మంచి శిక్షణ అనీ, చూస్తూంటే సైనికులకు సంతోషకరమైన దృశ్యమనీ భావించబడేది అటువంటి కఠిన కసాయితనము—అటువంటి నిర్దయాచారము అటువంటి అమానుష్యమైన క్రౌర్యము. జపానువాళ్ళు అనుట కాదు. అది సర్వసామాన్యము తన కన్ని యితరులు వారు అన్నీ తక్కువ అని నిశ్చయిస్తాడు కనుక దురాక్రమణాలకి చెందిన స్త్రీ విషయంలోగాని, పురుషుని విషయంలోగాని కనికరంగా వుంతకుండా చంపడం అసాధ్యమని సామాన్యంగా ప్రతి జపానువాడు భావిస్తాడు

అటువంటి వాళ్లలో ఇండియా యెలా ప్రవర్తించగలదు? అందుకు ఒకే మార్గం జపాను వాళ్లను అణచి పారవేయాలి వాళ్లకున్న ఆ దుర్మార్గశక్తిని నిర్మూలించి వాళ్లని నిర్జీవులుగా చేయగలగాలి. వాళ్లు, అటువంటి సరళతనూ చేకూరి కొంగిపోవడము కన్న మరొకటి రాదు

A A A 571—TG

శ్రీ మాల్టు సిగరెట్లు

ఉబ్బసమునకు

దివ్యమైన చికిత్స



కాలము, ప్రవాహము ఎవరికోసం ఆగవు

తీ నిక్షేపాలో, కాలం గడిచిందంటే రూపాయలు, బంగారం, వైరులు పట్టాలు అని అర్థం. మీరు యాత్రచేయకపోయినా వుండి, ఇంట్లో దాచ్చు ఆడేటప్పుడే జీవిత భీమాచేసికొనవలసిన సమయం. నేడే యూనియన్ లైఫ్‌తో పరిచయం చేసుకోండి!

డి. ఎస్. అప్పారావు, మేనేజింగ్ డైరెక్టర్,

యూనియన్ లైఫ్

అస్యూరెన్స్ కంపెనీ, లిమిటెడ్.

(గ్రామస్థులకు సామాన్యమానవులకు బీమా సంస్థ కంపెనీ)

హెడ్ ఆఫీసు: ఫోర్టు, బొంబాయి.

బ్రాంచీలు: సూరత్, బరోడా, అహమ్మదాబాదు, రాజకోట, కరాచి, ఢిల్లీ, లాహోర్, పెషావర్, మద్రాసు, కొలంబో. మీకు సమీపమైనవి: కలకత్తా, అలహాబాదు, జాంషెడ్‌పూర్. ఇంకా, సిలోను, బ్రిటిష్ యాక్సు ఆఫ్రికా అటూ ఏజన్సీలు కలవు. "యూనియన్ లైఫ్" వారిది పాలసీలు పొందుటకు ప్రీమియం లేకుండా, శ్రేష్ఠమైనవిగా వుండి రక్షణయిచ్చుచు మద్రాసు ప్రెసిడెన్సీ అంతటినుండి, పలుకు డీలరు ఏజంట్లు, అర్జెంటు కావలెను.

బ్రాంచి సెక్రటరికి, రాయండి:

యూనియన్ లైఫ్ అస్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్,
9, ఆర్మీనియన్ స్ట్రీట్, వై ఎం ఐ.ఎ. బిల్డింగు, : : : : మద్రాసు

అగ్ని, మోటారుకారు భీమాకు

యునైటెడ్ ఇండియా

వైర్ అండ్ జనరల్ ఇన్సూరెన్సు కం॥ లి॥

యునైటెడ్ ఇండియా వైర్ బిల్డింగు, ఎస్ప్లనేడ్, మద్రాసు.

టెలిఫోన్ 4241
Grams "UNIGEN"
పోస్టుబాక్సు 1207.

డాక్టర్ జే. సి. ఘోష్ ఎం.ఏ, ఎఫ్.సి.ఎస్. (లండన్), ఎం.సి.ఎస్., (అమెరికా)

ఆయుర్వేదవైద్యుడు, లోగడ జగన్నాథపురం కాలేజీలో సైన్సు ప్రొఫెసరు.

ప్రకటన

గుంటూరుజిల్లా, చేపల్లెలోని మెకర్జీ శ్రీనివాస మెడికల్ అండ్ ఫ్యాన్సీ స్టోర్సు వారిని,

స్వదేశ సంస్థానములతో సహా మద్రాసురాష్ట్రమునకంతటికి, 15-1-1944 నుండి మా జోలో లేజింట్లుగా నియమించితిమని తెలియజేయుటకు సంతసించుచున్నాము. మా ఆర్డరులు, రిజంట్లు వారి వారు యూనివర్సిటీ సదరు సోల్ ఏజంటు గన్నిచోటుల తోప్పించగలరని కోరుచున్నాము.

ప్రస్తుత పరిస్థితులలో, దొరకు తెలిసిన జోడు లను యిలాగులో తెలిపనవి కుగా కొన్నింపగలరని కచ్చిత నరికూడ విన్నందుకోరుచున్నాము

మృతసంజీవిక
11 డోసులు రు 3 0 0

మృతసంజీవిక
22 డోసులు రు 5 8 0

వారిజాది సరస
8 డోసులు రు 1 8 0
,, 16 డోసులు రు 2 13 0
,, 24 డోసులు రు 4 2 0

చ్యవనప్రాశ
,, 1 సేరు రు 6 0 0
,, ½ సేరు రు 3 0 0
,, ¼ సేరు రు 1 8 0

ఇవన్నీ ఆకలిమందు, అష్టగుణాలకు 8 డోసులు రు 1-2-0, 16 డోసులు రు 2 0-0, 24 డోసులు రు 2-14 ఇవి కంటూ కలవు నిరయించబడినవి. 6, 12 డోసులవి కావలసినవారు [illegible]

సదరు పోస్టేజీ ఖర్చు ప్రెస్, రాజమండ్రి అని వ్రాసి పంపుగలరు.

వేజీలు పత్రికా ప్రకటన వెల
1168 5-0-0

ఆయుర్వేద పండితులు, కీలాద్రి వాసుదేవశాస్త్రి రచించినది. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మాతృకలతో [illegible] రోగనిదానములు, రసశాస్త్రపాఠములు, కుపథ్యములు, పథ్యపాఠములు, [illegible] వర్ణింపబడినవి. రు 5-0-0, [illegible] పంపుగలరు. సదరు పోస్టేజీ ఖర్చు ప్రెస్, రాజమండ్రి అని వ్రాసి పంపుగలరు.

కాకినాడ మ్యునిసిపలు కౌన్సిలు

కమిషనరుదర్యాప్తు ఖండించుట

(స్వకీయ విలేఖరి)

కాకినాడ, ఫిబ్రవరి 25.

నిన్న సాయంకాలం శ్రీ [illegible] వెంకట నారాయణ నాయుడుగారి అధ్యక్షతక్రింద కాకినాడ పురపాలకసంఘపు జరిగిన 12-1-41 నాటి కౌన్సిలు అనుమతిపొందక ముందే ఎలెక్ట్రిక్ గడియారము లీకరించినందుకు తెలియజేసిన విచారణను, తిరిగి దానిని అంగీకరించుటకు కమిషనరుగా రాగినవారు ప్రతిపాదించుచు కాకినాడ మునిసిపలు కౌన్సిలుచేసిన తీర్మానాన్ని - రాష్ట్రాలిక్రింగ రద్దుచేస్తూ జిల్లా కలెక్టరు పంపిన ఉత్తరువును కౌన్సిలు ముగ్ధ అమలులో వెంటనే కుదరదో తెలియజేయవలసినదిగా కౌన్సిలును కోరుచు పంపగా దీన ప్రభుత్వ ఉత్తరువును తీర్మానం ప్రకారం అమలు జరుపనందుకు కమిషనరుగారి చర్యను గురించి కమిషనరు తాను విచారణాన్ని వెలిబుచ్చవలెనియు, తిరిగి ఎలెక్ట్రిక్ గడియారం స్థంభాన్ని యథాస్థానములో పాతుటకు చాదానమిసుంగలేదనియా-కలెక్టరుగారికి వ్రాసిన జాబును గురించి కౌన్సిలు తీర్మానం తాత్కాలికంగ గరచ్చుచేయక కలెక్టరు ఆర్డరును గురించి ఆలోచించవలసినదిగ ఫేర్ మెన్ గారికోటు పురపాలకసంఘం వారు దాదాపు రెండుగంటలు చర్చించిరి.

ఫేర్ మెన్ గారు మాట్లాడుచు మునిసిపలు కమిషనరుగారి నాధారపరచుకొని జిల్లాకలెక్టరుగారు ఉత్తరువు జారీచేయుటవలన కౌన్సిలు ప్రతిష్ఠ నిలబెట్టుకొనవలసిన సమయ మాసన్నమయిన దనిరి. గడియారస్థంభాన్ని ప్రతిష్ఠించితీరాలా కౌన్సిలు కోరలేదు. కమిషనరుగారే అందుకు పూనుకొంటామని మాట యిచ్చారు. ప్రభుత్వాజ్ఞ లేనబద్ధంగా లేదనిరి

కమిషనర్ సమాధానం

కమిషనరు శ్రీ కె. రామకృష్ణయ్యవాదక్షిణారు మాట్లాడుచు స్థానిక అడ్మినిస్ట్రేటివ్ కమాండెంటు, పోలీసుఅధికారి ఆ స్థంభం ప్రమాదంగా ఉందికాబట్టి తీసివెయ్యాలని కోరినందున తాము కౌన్సిలుఅనుమతి పొందవలసిన కాలము లేక దానిని ఊడపెరుంచితిమని రి వారు మీటింగుహాలులోకి తెచ్చిన రామాయణగ్రంథాన్ని ప్రక్కకొని ఫేర్ మెన్ గారి వైపు ఫేర్ మెన్ గారి "కమిషనరు వినారాన్ని వలిబుచ్చాడు" అని (ప్రమాణం చేసి) చెబుతే తాము వారినిర్ణయానికి బద్ధులు మయ్యెద మనిరి. స్థంభాన్ని తిరిగి స్థాపించడానికి చేసిన వాగ్దానము విషయమై కమిషనరుగారు ఏమీ చెప్పలేదు. తీర్మానానికి విరుద్ధంగా అర్థము చెప్పవలెనన్నది కౌన్సిలు నిర్ణయం చెయ్యాలనిరి. 12-1-44 తేదీన తాము మిచ్చిన వాగ్దానానికి అర్థ మేమి లేక గూఢార్థమేమి లో చెప్పవలసినదిగా కౌన్సిలర్లు కమిషనరుగారిని కోరగా కమిషనరుగారు జవాబేమీ చెప్పలేదు.

కొంతసేపటికి కౌన్సిలు సమావేశము రహస్యంగా జరిపితే కొన్ని విషయాలు చెబుతామని కమిషనరుగా రనిరి. వానికి చైర్మెన్ గారు యీ పద్ధతిలో యీసభ రహస్యంగా జరపకలసిన అగత్య మేమి కనబడుటలేదని చెప్పిరి.

ఈదినవు తీర్మానములు కౌన్సిలువారంగీకరించిరి. తీర్మానాలకు 17 గురు అనుకూలురు, 3 గురు వ్యతిరేకులు, 1 రు తటస్థులు.

"ఈవిషయానికి సంబంధించిన సంగతులన్నీ ప్రభుత్వంవారి గమనింపులోనికి తెచ్చుటకున్ను, యీలేఖకు సంబంధించినంతవరకు న్యాయంగా లేనందున, జిల్లామ్యునిసిపాలిటీల చట్టము సెక్షను 80 (2) ననుసరించి లేనందున, శాస్త్రవిరుద్ధ మైనందున కౌన్సిలు ఆర్డరు రద్దుచేయవలసినదని ప్రభుత్వమువారిని కోరుచున్నారు."

"ఈతీర్మానానికి అనుబంధంగా ప్రభుత్వానికి పంపవలసిన కన్నింగరుకు చేర్చిన స్టేటుమెంటు తయారుచేయుటకు ఫైరుమన్, వైస్ చైరుమన్, శ్రీ వి. సుబ్బరాజు, శ్రీ పి. భీమలింగమూర్తిగార్లతోకూడిన కమిటీకి అధికార మివ్వడమైనది"

కమిషనర్ ప్రవర్తన ఖండన

"గడియారస్థంభము తిరిగి నిలుపనే యత్నాలలో [illegible] కిచ్చివచ్చాగా నాకు విరుద్ధంగా చేసినందుకు, గడియారస్థంభాన్ని తీయించేసినందుకు వలిబుచ్చిన "విచారము" అనేపదము ఉపయోగించలేదని చెప్పినందుకున్ను మ్యునిసిపలుకమిషనరు శ్రీ కె. రామకృష్ణయ్యగారిచర్యను, ప్రవర్తనను యీ సభవారు ఖండించుచున్నారు

"శాస్త్రవిరుద్ధంగా కలెక్టరుగారు కౌన్సిలు తీర్మానాన్ని తాత్కాలికంగ రద్దుచేయకుండా యీ సభవారు నిరసిస్తున్నారు."

శ్రీ వక్కా సూర్యనారాయణ, శ్రీ పులుపర్తి భీమలింగమూర్తి, దివాన్ బహద్దూర్ కొమ్మిశెట్టి సూర్యనారాయణమూర్తి నాయుడుగారు సభలో పాల్గొనిరి.

దివాన్ బహద్దూర్ సూర్యనారాయణమూర్తి నాయుడుగారు మాట్లాడుచు కమిషనరుగారు 'క్రిటిక్' అనుపదము నుపయోగించిరని చెప్పుటకు కిలుకోదనియు, 'సాకీ' అనే పదాన్ని ఉపయోగించారనియు, 'క్రిటిక్' చెప్పారు కాబట్టి అంటేటతో ఊరుకోండి అని తాము కౌన్సిలుకు హెచ్చరిక చేసినప్పుడు కమిషనరుగారు అది కౌదనరనియు చెప్పి కమిషనరుగారి వాగ్దానమునుగురించి నాయుడుగా రేమంటే చెప్పలేరు ఎక్కడ గడియారస్థంభము ఉండేచోటులో చాల ప్రమాదకరముగా నుండెనని అభిప్రాయము వెలిబుచ్చి

కౌన్సిలర్లకు సవాల్

చైరుమన్, వైస్ చైరుమన్ గార్లు దీర్ఘోపన్యాసాలు గావించి ఏకగ్రీవంగా కమిషనరుగారు విచారము తెలియజేసి, వాగ్దానము సంగతులో, అచరణయు మిట్టిన పుస్తకములో వ్రాయబడింది వివరించారు. కమిషనరుగారి ప్రవర్తన తీవ్రంగా నిండింది. అన్నగారి అనలేనవసరం కౌన్సిలుకు సవాలనిరి. రామాయణగ్రంథాన్ని మాపరిచ్ఛిన్న ప్రమాణం చేయమనుటం [illegible] వలసినదని, కమిషనరుకు పోరాదుననియు, సుదీర్ఘకాలపోరాదుననియు చెప్పిరి

శ్రీ స్వామినాథన్ కేసు

డిఫెన్సువ్లీడరు అభ్యంతరం

రాజమహేంద్రవరము, ఫిబ్రవరి 24 — శ్రీ టి. యస్ స్వామినాథన్ ఐ. సి. యస్, కె. అచ్యుతరామయ్యగార్లపై తేబడిన కేసులో స్పెషలు మేజిస్ట్రేటు రావు బహదూరు టి. యస్. రామయ్యగారి ఎదుట తిరిగి నేడు విచారణ ప్రారంభమయ్యెను.

కోర్టు ప్రారంభము కాగానే స్వామినాథన్‌గారి పక్షమున పనిచేయుచున్న న్యాయవాది శ్రీ అవసరాల రామారావుగారు కలక్టరు మేజిస్ట్రేటుగారి ఎదుట బాకులుచేసిన చార్జిషీటులో తెలుపబడిన డాక్యుమెంటులను చూచుటకు అనుజ్ఞనిమ్మని కోర్టువారిని పిటిషనులో కోరిరి. చార్జిషీటులో ముప్పదిమూడు క్రిమినలు కేసుల గురించియూ, అనేక రిజిస్టరులగురించియు వ్రాయబడెననియు, యీ కేసు ఘనులున్ను, రిజిస్టరులను చూపకుండా క్రాసుపరీక్ష చేయుట దుర్లక్షణమనియు నుడివిరి. ఏ మ్యూడాయిస్తానము అట్టి రికార్డులను చూచుటకు మామూలు లా ప్రకారము హక్కుగల దనిరి. క్రిమినల్ ప్రాసీజరు కోడ్లు 548, 554 వ్రాసులు తమ వాదమును బలపరచుచున్నవనిరి. ఏ వ్యక్తియైనను తనకు నష్టము కష్టము కలుగునని కనిపించినప్పుడు రికార్డులో ఏ భాగమునైనను కాపీలు తీసికొనుటకు 548 వ్రాసు క్రింద హక్కు గలదనిరి. చార్జిషీటులో తెలుపబడిన అన్ని రికార్డులవలనను శ్రీ స్వామినాథన్‌గారికి నష్టము కలుగదని చెప్పగలరా యనిరి. రికార్డు కాపీ తీసికొనుటకు హక్కుగలిగినప్పుడు రికార్డును పరిశీలించి అయినను మాడుకుండ కాపీ తీసికొనుటకు అవకాశము ఎట్లున్నదో తెలపమనిరి. ముద్రపెట్టబడనిదా వున్న రికార్డులకు కాపీ దరఖాస్తు చేసి తీసికొనవలెనా అనిరి. బొంబాయి హైకోర్టువారు ఏ. ఐ. ఆర్ 1942 లో బొంబాయి 26 లో అన్నిడాక్యుమెంటులకును సర్టిఫయిడుకాపీలను తీసికొనవని చెప్పుట అధర్మమనియు, రికార్డులను ఇనిస్పెక్టు చేయుటకు హామీ నిచ్చుట ధర్మమనియు తెల్పి రనిరి.

పబ్లికు ప్రాసిక్యూటరు శ్రీ రెబ్బాప్రగడ సుబ్బారావుగారు మాట్లాడుచు క్రిమినలు కూలు ఆఫ్ ప్రొసీజరులో అట్టివిధాన మేమియు వ్రాయబడలేదనియు, 80 మందిసాక్షులు కేసు ముద్దాయి పక్షమునకు వ్యతిరేకముగా నున్నదనియు నుడివిరి.

శ్రీ అవసరాల రామారావుగారు మాటాడుచు క్రిమినలు ప్రొసీజరుకోడ్డు 162 సెక్షను క్రింద తీసికొనిన స్టేటుమెంటులకు 30 మంది సాక్షులు వర్తించుననియు, ఇన్ స్పెక్షనుహక్కు విషయమై ఆ తీర్పులో ఏమీ చెప్పబడలేదనియు నుడివిరి.

శ్రీ రామారావుగారి పిటిషనుపై మేజిస్ట్రేటుగారు ఆర్డరును తరువాతి వేసెదమనిరి.

నేడు ప్రాసిక్యూషన్ పక్షమున ముగ్గురు సాక్షులను పరీక్షచేసిరి ఆరవప్రాసిక్యూషన్ సాక్షి శ్రీ కంటాల సూర్యనారాయణగారు—ఇనిశేశ్వరము పంచాయితీబోర్డు ప్రెసిడెంటు శ్రీ మద్దూరి శేషగిరిరావు తెల్పిన పరువునష్టపు దావాలో ముద్దాయిలలో నొకరు, ప్రాసిక్యూషన్ 4-5 సాక్షులు తెల్పిన విషయములనే తెల్పిరి.

క్రాసుపరీక్ష జరుగుచుండగా తాము పోలీసువారికి వ్రాసియిచ్చిన రిపోర్టు మతలబులో పోలీసువారిచెట్టి సంబంధములేదని ప్లీడరుగారు అడుగకుండగనే వారంతటవారు తెల్పిరి.

7వ ప్రాసిక్యూషన్ సాక్షిగా శ్రీ అంగాడ సింకన్నగారిని పరీక్షచేసిరి. 1941 లో శ్రీ మద్దూరి శేషగిరిరావుగారు తెల్పిన పరువునష్టపు దావాలో ముద్దాయిలలో నొకరగు శ్రీమల్లాది సాంబశివరావుగారు తమవద్ద గుమాస్తాగా పనిచేసి రనిరి. 5వ ప్రాసిక్యూషన్ సాక్షి సాంబశివరావుగారు తెలిపిన విషయములనే వారుకూడ తెల్పిరి.

8 వప్రాసిక్యూషన్ సాక్షి శ్రీ చుండ్రు నారాయణగారిని సాక్ష్యముప్రారంభమగుటకు పూర్వము శ్రీ అవసరాల రామారావుగారు కోర్టువారి కొక విన్నపము చేసిరి. శ్రీ చుండ్రు నారాయణగారికి 1941 సి. సి 177 లో జరిమానాపడినదనియు, ఆపాయిలును మాచుటకు అనుజ్ఞయిమ్మనియు కోర్టువారిని కోరిరి.

ఇవ్వకూడదని పబ్లికు ప్రాసిక్యూటరు శ్రీ రెబ్బాప్రగడ సుబ్బారావుగారు నుడివిరి

ఏకేసులోఅయితే తనకు జరిమానావిధించారో ఆ కేసు విషయముల గురించి సాక్షి సాక్ష్యమును యివ్వబోవుచుండగా ఆ కేసు రికార్డును ముద్దాయికలేదు చూచుట ధర్మము కాదా యని మేజిస్ట్రేటుగారు అడిగిరి

అంకెపాయిలును చూచుటకు వీలులేదనియు, తాము ఏడాక్యుమెంటులను ఎగ్జిబిట్టు చేయుదుమో ఆడాక్యుమెంటులనే మీరు చూచుటకు వారికి అధికార మున్నదనియు, డిఫెన్సును సవరించుట కోర్టువారి పనికాదనియు పబ్లికు ప్రాసిక్యూటరుగారు నుడివిరి

డిఫెన్సు తమ ముందునున్న రికార్డులలో నన్నచో ముద్దాయి ఏకేసు ఆరికార్డులను ఎందుకుచూడకూడదో తెలియుటలేదని మేజిస్ట్రేటుగా రనిరి

కేసురికార్డును చూచుటకు మేజిస్ట్రేటుగారు అంగీకరించిరి.

8 వ ప్రాసిక్యూషన్ సాక్షి శ్రీ చుండ్రు నారాయణగారు తాము మండపేటలో వక సినిమాకు ప్రొపయిటర్లమనియు, వక సినిమాకేసులో 1941 లో రాజమండ్రి జాయింటుమేజిస్ట్రేటుగారను శ్రీ టి. యస్. స్వామినాథన్ గారు తమకు 75 రూపాయల జరిమానా వేసిరనియు, తమతోబాటు ఆ కేసులోనే మరి యిద్దరకు జరిమానాపడినదనియు, జరిమానావిధించినరోజుననే 50 రూపాయలు కల్టరుగారికి స్వయముగా నిచ్చి రసీదుపుచ్చుకొంటిమనియు, లెక్కించిన పాతికరూపాయలను మనిగార్డరుద్వారా పంపితిమనియు, మనియార్డరు రసీదు అందుకు వున్నదనియు, 1943 జరిమానాకు జప్తువారంటు రాగా తమ ప్లీడరుగారి గుమాస్తా ద్వారా రసీదులను రాజమండ్రి సబు మేజిస్ట్రేటుగారికి అందచేసి నిరనియు నుడివిరి

క్రాసుపరీక్షలో తా మెన్నడును రాజమండ్రి జాయింటు మేజిస్ట్రేటుగా పనిచేసిన శ్రీ ఉద్దండరామయ్యగారిని కలుసుకొనలేదనియు, వారెన్నడును తమకు కబురు పంపలేదనియు నుడివిరి.

మరి నల్లురు సాక్షుల విచారణ

రాజమండ్రి, ఫిబ్రవరి 26 — నేడు తిరిగి మరి నల్లురు సాక్షులు విచారింపబడిరి. బరకాస్సు యజమాని, వైద్యకంపౌండరులు, 1941 లో నిందితుడు తమ నుండి 27 రూపాయలు తీసుకొనినని మేజిస్ట్రేటుగారి ఎదుట కోర్టులో తెల్పిరి. డిఫెన్సు న్యాయవాది, ఈ సాక్ష్యం కేసులోని మొదటి సాక్షిగారు ఆచారమునకు పూర్వం తీసినట్టి వ్యత్యాసంగా వున్నదని అభ్యంతర పెట్టినారు రెండవ ఇద్దరు పోలీసువారిపై బుస్సు, తాడిపర్తిలో ఒక ప్రాసిక్యూషన్ కేసులో 95 రూపాయలు వసూలుచేసి స్వయంగా స్వామినాథన్‌గారి కప్పగించిరని చెప్పిరి

1941 లో ఒక [illegible] ప్రమాదం కేసులో 15 రూపాయలు జరిమానాను స్వయంగా స్వామినాథన్‌గారి కప్పగించిరని మరి యిద్దరు సాక్షులు తెల్పిరి.

కేసు వాయిదా వేయబడెను.

తాటిబెల్లం పారిశ్రామికులకు సహాయం

ఏలూరు, ఫిబ్రవరి 19

ఆంధ్రదేశం తాటిబెల్లపు పారిశ్రామిక కార్మికసంఘం ప్రెసిడెంటు రాయిన శ్రీ రామమూర్తిగారు మద్రాసు గవర్నరు ఫలహారాదారు శ్రీ కంటి రామమూర్తి పంతులుగారిని ఈ 16 న సెంట్రలుజైల్ హోటలో సందర్శించి, పారిశ్రామికుల యిబ్బందులను గురించి మనవిచేశారు — పశ్చిమ గోదావరి జిల్లాలోని నిడదవోలు, అత్తిలి, తాడేపల్లిగూడెం, భీమవరం కేంద్రాలలో, పూ॥ గో॥ జిల్లా ముమ్మిడివరం కేంద్రంలోను తాటిబెల్లపు పారిశ్రామికులకు లోఆపరేటివ్ డిపార్టుమెంటువారని క్రయ విక్రయ సంఘములు రిజిస్టరుచేయించి, సొసైటీలద్వారా బెల్లపు వ్యాపారం జరుపుకూ పారిశ్రామికులకు కావలసిన పనిముట్లు ఆహారపదార్థాలూ సొసైటీద్వారా చెప్పించి సరియైన ఖరీదుకు యిప్పించవలసినదిగా ఎంతకాలము నుండో లోఆపరేటివ్ డిపార్టుమెంటువారిని కోరుచున్నా ప్యాకీ అందు కంపెనీవారు పెట్టే అపదిర్పు కారణాలను పురస్కరించుకొని రిజిస్టరు చేయకుండా ఉన్నారనిన్నీ, ఈ పారిశ్రామికులకు అవసరమయిన పదుపాయములు చేసేయెడల ప్రతిపాలనా లక్షపుట్లు తాటిబెల్లం తయారుచేసేవారున్నారనిన్నీ విజ్ఞాపనచేశారు శ్రీ కంటి రామమూర్తి పంతులుగారు అన్నీ సావకాశంగావిని తగుచర్య తీసుకుంటామని జబాబిచ్చారు.

కాంగ్రెస్‌వాది అరెస్టు

బెజవాడలో ఈమధ్యను కాంగ్రెస్‌వాదులు జరిపిన సభకు అధ్యక్షత వహించినారను కారణముగా సుంకర సుబ్బారావుగారిని బెజవాడ పోలీసులు అరెస్టు చేసినారని తెలియుచున్నది.

చెవుడు

"చెవుడు పోగొట్టురాదు" చెవుడుగాని, చెవిసంబంధించిన దుర్వేదనలనగాం పోగొట్టునట్టి ఒక గొప్ప అద్భుతమైన ప్రత్యక్షమందు ఎంతకాలమునుండి ఉన్న చెవుడైనను, నిర్మూలరూపముగా పోయేటట్లు చెవిటివారు స్వాధీనముగావిందురు చెవుడు రాంచెడైనను, ఎప్పటివగా నున్నను, పూర్తి చెవుడైనను, తీవ్రచెవుడైనను, జ్వరమువలనగాని, నరములబలహీనతవలనగాని గాయమునవలనగాని, ఇప్పుడుమరియే ఇతర అవయవములపల్లగాని కలిగిన చెవుడైనను అనుమానములేకుండ చూడుము చీడుకాటుబడుట ఆగును మరియు చిరకాలిక వ్యాధులుగ నుండిన ఈ చెవుడుపుచే చేరకపోవుట చెవిటివారు దాగుగా చిగుర్చుచున్నారు కరదు 10 పోస్టేజి చేరు

ఏజంట్లు —అప్పా అండ్ సంస్థ, 286, వైనాయకుడు స్ట్రీట్, మద్రాసు.

రాయల్ ఇండియన్ నేవీ

ఈసర్వీసులో దిగువ తెలిపిన ఉద్యోగములు ఖాళీగానున్నవి:

		ప్రారంభవేతనం.	విద్యార్హత	వయస్సు.
కమ్యూనికేషన్ బ్రాంచి(సిగ్నల్సు)	రు	60	6-వ ఫారం	17½ నుంచి 24 వరకు
రైటరు ...	రు	60	,,	17½ నుంచి 23 వరకు
సీమెన్ ..	రు	40	4-వ ఫారం	17½ నుంచి 24 వరకు
స్టోకర్లు ..	రు	40	,,	,,

అలవెన్సులు—భోజనము, దుస్తులు, కిరికి సరైరాలు ఉచితము

పూర్వానుభవం అక్కర లేదు.

యితర వివరాలకు గ్రాసుకొనుడు

అసిస్టెంటు రెక్రూటింగు ఆఫీసరు,

బెంగుళూరు,	కోయంబత్తూరు,	తిన్నవెల్లి,	నెల్లూరు,
బళ్లారి,	కన్నూరు,	తిరువనంతపురం,	విశాఖపట్టణం.
బెజవాడ,	కడప,	మధుర,	

అగ్గిపెట్టె



ఏ గంటలోనైనా సరే! 10 నిమిషములలో

సారిడాన్

అన్ని నొప్పులను నిర్మూలించును



బియ్యం, పిండి మిల్లు యజమానులకు!

యెమెరీ వాడుకదారులందరికి

"అలిరాక్సు" సింథెటిక్ యెమెరీ

"అలిరాక్సు" సరియైన యెమెరీ

తయారుచేయువారు —E. K. Dickins, Sivayoy Bauxite Mines, Yercaud P.O.

ఇది మొదటి తరగతి యిండియన్ ప్రాడక్టు విదేశములనుండి దిగుమతి చేయబడుచున్న ఉత్తమతరగతి యెమెరీకంటె శ్రేష్ఠమయినదిగా కాకున్నను, దానితో సమానమయినదిగ పరిగణింపబడినది. ఇతర యే యిమెరీపేమ్ యెమెరీకన్నను మిక్కిలి సేలైనది

"అలిరాక్సు" ఇండియాగవర్నమెంటు సప్లయి డిపార్టుమెంటువారిచే ఆమోదింపబడినది సదరు డిపార్టుమెంటుకును, ఇండియన్ రైల్వేలకును సైమాదిగా వారిచే సప్లయి చేయబడుచున్నది. ఇతర వివరములకు.

M/s. GORDON, WOODROFFE & CO., (MADRAS) Ltd
P. B No. 42, MADRAS

శతయుగపారిజాతవైద్యశాల

హోల్సేల్ బ్రాంచీసింధూరము

సమస్త సుఖవ్యాధులకు రాజౌషధము.
స్త్రీల ఋతుశూలలు, కుసుమరోగములను మాన్పును.
ఆంధ్ర దేశమంతటా బ్రాంచీలు కలవు.
శాస్త్రీయమైన 202 ఆయుర్వేదౌషధములు విక్రయమునకు దొరకును.

శ్రీ కుమారగిరి వైద్యశాల,
[illegible]

"నేను రక్షింపబడినందుకు, అమిత చాలా సంతోషంగా ఉంది."

జమ్మిగారి లివర్ స్ట్రోర్

జమ్మిగారి లివర్ స్ట్రోర్, గత 36 సంవత్సరములలోను ప్రాంతపత్ర చికిత్సను "లివర్, ప్లీహ వ్యాధుల" నుండి, గుణములని బిల్లలను వేలకొలది కాపాడింది.

—అనిక్కోట్లు అమ్మబడుచున్నవి—

జమ్మి మెడికల్ మణియ్య అండు సన్స్—మైలాపూరు, మద్రాసు.

మన్ ఆఫీసు -కుంభకోణం (యస్. ఐ. రైల్వే)

బ్రాంచీలు - బొంబాయి, కలకత్తా, లక్నో, తిరువనంతపురం, పాలకొల్లు, విజయనగరం.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7 Thambu Chetty Street, G.T. Madras.